# "ఎల్‌నిన్యోకు ప్రకృతి వ్యవసాయమే పరిష్కారం: కలెక్టర్"

- రూ.118.84 కోట్ల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ
- లబ్ధిదారుల ఇంటి ముంగిటకే పింఛన్ అందజేత
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



2


మనసులో మాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ

అమలాపురం | తణుకు | ఏలూరు | భీమవరం

మంగళవారం 2 జూన్ 2026 పేజీలు 16




## జూన్ 4 రాష్ట్ర విముక్తి దినం..

- సంక్షేమం, అభివృద్ధితో ముందుకు సాగుతున్నాం
- రెండేళ్ల క్రితం విధ్వంసం నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి : సీఎం చంద్రబాబు

**తుని (మనసులో మాట) జూన్ 01 :**

విధ్వంసం నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా జూన్ 4 తేదీ చరిత్రలో నిలిచి పోతుందనీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గత పాలన అంతా విధ్వంసకర పాలన, బహిరంగంగా నవ్వాలని అనుకున్నా ప్రజలంతా భయపడే పరిస్థితి. ప్రజలు వెళ్లి పోకుండా కందకాలు తవ్వి, ఫెన్సింగ్ లు వేసి మరీ సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచి పేదల కోసం పని చేస్తున్నాం. దానికి నిదర్శనం పింఛన్ల పెంపు. రూ.10 లక్షల కోట్ల

..మిగతా 2లో



# చామవరంలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

**సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు**

**తుని (మనసులో మాట) జూన్ 01:**

కాకినాడ జిల్లా,తుని మండలం, చామవరం గ్రామ పర్యటన సందర్భంగా విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చామవరంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్నారు.హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పి.నారాయణ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ ఎంపీ

..మిగతా 2లో

# 2.68 లక్షల మందికి రూ.118.84 కోట్ల పింఛన్లు

2

- లబ్ధిదారుల ఇంటి ముంగిటకే పింఛన్ అందజేత
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి





## అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- కమిషనర్ రాహుల్ మీనా
- పీజీఆర్ఎస్ ద్వారా 23 అర్జీలు స్వీకరణ

2



## చామవరంలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

ఉదయ్ శ్రీనివాస్; జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్; డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పెద్దాపురం, తుని నియోజకవర్గ ఎమ్మెల్యేలు చినరాజప్ప, యనమల దివ్య, సీఎం పర్యటన కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్; కౌడా చైర్మన్ తలాటం నాగ వెంకట సత్యనారాయణ, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, చిక్కాల రామచంద్రరావు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఇతర ప్రజాప్రతినిధులు ఏలూరు జోన్ డీఐజీ జీవీజీ అశోక్ కుమార్, డా.బీఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కాకినాడ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ తదితరులు ఘన స్వాగతం పలికారు.

## ఎల్‌నినో్యకు ప్రకృతి వ్యవసాయమే పరిష్కారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**

వాతావరణ మార్పులు, ఎల్‌నినో్య ప్రభావాల కారణంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు భరోసానిచ్చే మార్గమని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. 202627 సంవత్సరానికి సంబంధించి ఎల్‌నినో్య పరిస్థితుల దృష్ట్యా ప్రకృతి వ్యవసాయ అనుకూలతపై రూపొందించిన పుస్తకాన్ని సోమవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షపాతం అనిశ్చితంగా ఉండే పరిస్థితుల్లో నేలలో తేమ నిల్వ, పంటల వైవిధ్యం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులు విస్తృతంగా అవలంబించాలని సూచించారు. ఎల్‌నినో్య ప్రభావంతో రుతుపవనాల ఆలస్యం, పొడి విరామాలు, అధిక ఉష్ణోగ్రతలు వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్, విత్తన గుళికలు, డ్రాట్ ప్రూఫ్ నమూనాలు, అర్ధచంద్రాకార సాగు విధానాలు, వర్షాధార, సాగునీటి పరిస్థితులకు అనుగుణమైన ప్రత్యేక నమూనాలు రైతులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాల సమన్వయంతో ఈ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో విస్తరించి రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించవచ్చని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఇంచార్జి డీఆర్వో ఎస్ భాస్కర్ రెడ్డి, ఎస్డీసీ ఎంఆర్ఆర్ ప్రేమ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు, డీపీఎం బీ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# 2,68,564 మందికి రూ.118.84 కోట్ల పింఛన్లు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**

తూర్పు గోదావరి జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం నుంచే నిర్దిష్టంగా ప్రారంభమైందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. జిల్లాలో మొత్తం 2,68,564 మంది లబ్ధిదారులకు రూ.118,84,95,000ల పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం రాజమహేంద్రవరం నగరంలోని 41వ వార్డు ఆవ బాంబే కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ కీర్తి చేకూరి స్వయంగా పర్యవేక్షించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా వారి చేతుల్లోకి పింఛన్ నగదును కలెక్టర్ కీర్తి చేకూరి అందజేశారు. పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్.. పింఛన్ సాయం వారికి ఏ విధంగా ఉపయోగపడుతోందో అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందని వెల్లడించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు



ఎదురైతే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్థిక భరోసా కల్పించడంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పింఛన్ మొత్తాన్ని లబ్ధిదారులు తమ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి రోజే శతశాతం పూర్తి చేయడానికి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సాయంత్రానికల్లా పారదర్శకంగా ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పంపిణీ పూర్తి చేయాలన్నారు. పింఛన్ పంపిణీకి సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. పింఛన్ లబ్ధిదారులు సీతా నాగదేవి (దివ్యాంగుల పింఛన్), ఎస్ సన్యాసిరావు (మెడికల్ పింఛన్) ఇంటి వద్దకే అధికారులు వచ్చి పింఛన్ అందజేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీన క్రమం తప్పకుండా పింఛన్ అందడం తమకు ఎంతో భరోసానిస్తోందని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇంటి ముంగిటకే పింఛన్ అందించడం ద్వారా ప్రభుత్వం మానవీయ పరిపాలన అందిస్తోందని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ బీ నాగేష్, ఆర్ఎంసీ కార్యదర్శి శైలజవల్లి, మున్సిపల్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4 రాష్ట్ర విముక్తి దినం..

(మొదటి పేజీ తరువాయి)

అప్పులు, బకాయిలు ఉన్నా...పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి రూ.4 వేలు చేశాం. దివ్యాంగులకు రూ.6,000 చేశాం. హెల్త్ పెన్షన్లు రూ.10 వేలకు, రూ.15 వేలకు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో అందించాం. ఏడాదికి దాదాపు రూ.32 వేల కోట్లు ఈ ఒక్క పథకానికే ఖర్చు పెడుతున్నాం. దేశంలోని మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో, ఇంత ఎక్కువ మందికి పింఛన్లు ఇవ్వడం లేదు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం ఉంటుంది తప్ప ప్రజలను కలిసి వారి కష్ట సుఖాలు తెలుసుకునే పరిస్థితి ఉండదు. అందుకే ప్రతీ నెలా 1 తేదీన ప్రజలను నేరుగా కలుసుకుని పెన్షన్లు అందిస్తున్నాం. రాష్ట్రంలో 62.34 లక్షల మందికి, రూ.2,729 కోట్లు పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తున్నాం. ఈనెల కొత్తగా మరో 5,606 మందికి రూ.2.24 కోట్లు స్పౌజ్ పెన్షన్ల కోసం మంజూరు చేశాం రాష్ట్రంలో చాలా మంది పేద కుటుంబాలకు 24 సంక్షేమ పథకాలు అందుతున్నాయి. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఆటోడ్రైవర్ సేవలో, మత్స్యకారుల సేవలో ఇలా వేర్వేరు పథకాలు వస్తున్నాయి. ఈ పథకాలతో పేదల జీవన ప్రమాణాలు పెంచాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించేలా చర్యలు చేపట్టాం. 23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు కూడా మన యువతకు వస్తాయి. మన రాష్ట్ర యువత ఎవరూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా పరిశ్రమలు తెస్తున్నాం. కాకినాడ సమీపంలో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమను రూ.80 వేల కోట్లతో పరిశ్రమ ఏర్పాటు చేస్తోంది. తుని పక్కనే అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ ఓ స్టీల్ సిటీని ఏర్పాటు చేస్తోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. యువత ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరుతున్నాం. పీఎం సేతు కింద యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేస్తున్నాం. ఏడాదికి 25 వేల మంది యువతకు శిక్షణను పీఎం సేతు కింద ఇస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్ర సహకారంతో తిరిగి పునరుద్ధరించాం. అలాగే విశాఖ రైల్వే జోన్ కల కూడా సాకారమైంది." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఏపీ**

పేదలకు విద్య, వైద్యంలో అత్యంత నాణ్యమైన సేవలు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విద్య కోసం పాఠశాలల్లో సంస్కరణలు తీసుకువచ్చాం. పాఠ్యాంశాలు మారుతున్నాయి. నాణ్యమైన విద్యను అందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులు చేయకుండా యూనివర్సల్ హెల్త్ పాలసీ కూడా తీసుకువస్తున్నాం. సంజీవని పేరిట వ్యక్తిగత ఆరోగ్యం కోసం డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందించి పర్యవేక్షిస్తాం. మెరుగైన జీవితాన్ని ప్రజలకు అందించేలా ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో సంజీవని అమలు చేస్తాం. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేలా ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ ఏడాది కూడా జూన్ లో యోగాంధ్ర కార్యక్రమాన్ని కూడా అమరావతిలో నిర్వహిస్తున్నాం. 14 రోజుల పాటు నిర్వహించే యోగాలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిస్తున్నాను.

## అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**

ప్రజల నుంచి అందే అర్జీల పరిష్కారం పట్ల అధికారులు త్వరితగతిన స్పందించాలని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 23 అర్జీలు రాగా వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 11, రెవెన్యూకి సంబంధించి 4, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 5, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి 2, పెన్షన్ కి సంబంధించి ఒకటి ఉన్నాయి. ఆయా సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రెయినేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలన్నారు. అర్జీల్లో ఏదైనా సమస్య పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్‌మెంట్ ఇవ్వాలన్నారు. అలాగే ప్రతి రోజు అర్జీలను మానిటర్ చేయాలని, గడువు తీరకముందే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకటరమణ, సెక్రటరీ శైలజవల్లి, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజర్ అబ్దుల్ మలిక్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మనసులోమాట

# ఆకలి తీర్చడమే అసలైన వేడుక..

- టీడీపీ నగర కమిటీ కోశాధికారి శెట్టి జగదీష్
- పేదల మధ్య జన్మదినోత్సవం
- అన్న క్యాంటీన్‌లో ఉచిత భోజనాల పంపిణీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1**

జన్మదినోత్సవాన్ని ఆడంబరాలకు దూరంగా ఉంచి, పేదల ఆకలి తీర్చే సేవా కార్యక్రమంతో టీడీపీ నగర కోశాధికారి, 22వ డివిజన్ ఇన్‌చార్జి శెట్టి జగదీష్ తన పుట్టిన రోజు వేడుకను అర్థవంతంగా..ఆదర్శవంతంగా నిర్వహించుకుని అందరి మన్ననలు పొందారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న అన్న క్యాంటీన్ల సేవలను మరింత ప్రోత్సహించేలా సోమవారం స్థానిక గోకవరం బస్టాండు సమీపంలోని అన్న క్యాంటీన్‌లో వందలాది మందికి ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచనల మేరకు



శెట్టి జగదీష్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, పార్టీ నాయకుడు మాటూరి సిద్ధార్థ తదితరులు పాల్గొని స్వయంగా భోజనాలు వడ్డించారు. జన్మదిన వేడుకను పేదల మధ్య నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే సందేశాన్ని అందించారు.

ఈ సందర్భంగా శెట్టి జగదీష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పునఃప్రారంభించిన అన్న క్యాంటీన్లు నిరుపేదలు, కార్మికులు, దినసరి కూలీలకు ఎంతో అండగా నిలుస్తున్నాయని అన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన భోజనం అందించడం ద్వారా వేలాది కుటుంబాలకు ఉపశమనం కలుగుతోందన్నారు. తన జన్మదిన



శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేదల మధ్య వేడుక జరుపుకోవాలని సూచించడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇకపై తమ కుటుంబంలో జరిగే ప్రతి శుభకార్యాన్ని కూడా అన్న క్యాంటీన్‌లో పేదలకు భోజనాలు అందించడం ద్వారా జరుపుకుంటామని వెల్లడించారు. ప్రజాసేవే పరమావధిగా భావిస్తున్న కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తరించాలని, పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు శాశ్వతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అన్న క్యాంటీన్లు నిరుపేదలకు వరంగా మారాయని శెట్టి జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త రాజేష్, బ్రింగుమళ్ల నారాయణ, తనోజ్, పూర్ణ, పైండా రవి, రామ్ జి, శ్రావణ్, సీహెచ్ రాము, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని శెట్టి జగదీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

**అమలాపురం( మనసులోమాట) జూన్ 1:**

ఆత్మీయ పలకరింపుతో పేదల సేవ పేరిట ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణం లో జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు . సోమవారం అమలాపురం రూరల్ మండల పరిధి లో రావుల చెరువు గ్రామపంచాయతీ నందు సామాజిక భద్రత వికలాంగ పింఛన్లను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,96,669 మంది లబ్ధిదారులకు రూ. 83.97 కోట్ల పంపిణీ చేస్తున్నట్లు వెల్ల డించారు. కొత్తగా సామాజిక భద్రత పింఛన్లు 261, ఆరోగ్య భద్రత పింఛన్లు 39, వితంతు పింఛన్లు 222 మంజూ రైనట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదల సేవలో పేరిటఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జిల్లా వ్యాప్తం గా పండుగ వాతావరణం లో జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రావులచెరువు గ్రామపంచాయతీ నందు నిర్వహించిన సామాజిక భద్రత పింఛన్ల కార్యక్రమం లో స్వయం గా పాల్గొని లబ్దిదారులను ఆత్మీయం గా పలకరించి పెన్షన్లను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగులు ఇతర అర్హులైన వర్గాల సంక్షేమం కోసం పెద్దఎత్తున చర్యలు తీసుకుం టోందన్నారు. ప్రతి నెలా సమ యానికి పెన్షన్లు అందించడం ద్వారా వారి జీవనోపాధికి, సామాజిక భద్రతకు భరోసా కల్పించడం ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 1,96,669 మంది లబ్ధిదా రులకు రూ. 83.97 కోట్ల పెన్షన్ రూపం లో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు పరిధిలో ఇంటి వద్దకే పెన్షన్లు అందించడం వల్ల లబ్ధిదా రులు సౌకర్యంగా సేవలు పొందుతున్నారని పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పారద ర్శకంగా అవినీతి రహితం గా అమలు కావడానికి ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఈ కార్యక్రమం లో డీఆర్డీఏ పీడీ డి రాంబాబు డిపిఎం అన్నపూర్ణ, డిప్యూటీ ఎంపీడీవో శాస్త్రి గ్రామ సచివా లయ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొ న్నారు.

# రేషన్ దందా నిర్వహిస్తే కట్టిన చర్యలు తప్పవు...

- చింతలపూడి సిఐ క్రాంతి కుమార్

**చింతలపూడి( మనసులో మాట ) జూన్ 1:**

ఏలూరు జిల్లా లింగపాలెం లో స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో సోమవారం చింతలపూడి సీఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో లింగపాలెం మండలంలో రేషన్ డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఇటీవల కాలంలో లింగపాలెం మండలంలో రేషన్ దందాపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పోలీస్ డిపార్ట్మెంట్ మరియు సివిల్ సప్లై అధికారులు స్పందించారు.లింగపాలెం మండలంలో ఉన్న రేషన్ డీలర్లు సక్రమంగా



పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని వారికి సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని సీఐ క్రాంతి కుమార్ హెచ్చరించారు. రేషన్ బియ్యం అక్రమ మార్గాల్లో కొనుగోలు చేసిన అమ్మిన సంబంధించి వ్యాపారస్తులు రేషన్ డీలర్లు పై , కఠిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత వ్యక్తుల సమాచారాన్ని ఉన్నతాధికారులకు పంపుతామని సిఐ తెలిపారు. మండలంలో రేషన్ దందా నిర్వహిస్తున్నారన్న సమాచారం ఉన్న వ్యక్తులను కూడా పిలిచి ఇకపై అక్రమ మార్గాల్లో రేషన్ బియ్యం వ్యాపారం నిర్వహిస్తే, ఐదు లక్షల వరకు బైండ్ ఓవర్ చేస్తామని, జైలుకు కూడా పంపుతామని సిఐ హెచ్చరించారు. కార్యక్రమంలో ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న, సివిల్ సప్లై ఆర్ఐ పులిదండి. శ్రీనివాసరావు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఉద్యోగావకాశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**అమలాపురం( మనసులోమాట) జూన్1:**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని నిరుద్యోగ యువతకు అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, ఇందుకోసం ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి నైపుణ్యాధికారి వహీద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ ఎస్డి సి), ఓయమ్ సిఏపి, ఎన్ఎస్డిసి సంయుక్త ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దేశంలో హోం బేస్డ్ కేర్ గివర్ ఉద్యోగాల కోసం అర్హులైన యువతి యువకులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇజ్రాయిల్ దేశంలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని, రెండు సంవత్సరాల కాల వ్యవధి ఈ ఉద్యోగం ఉంటుందన్నారు. 25 నుంచి 45 సంవత్సరాల వయసులోపు వారు మహిళలు పురుషులు అర్హులని, ఇంటర్వ్యూ విధానం ఆన్లైన్ వీడియో రికార్డు ద్వారా ఎంపిక చేయబడుతుందని తెలిపారు. నెలకు రూ.1,99,770 లక్షలు వేతనం ఉంటుందని తెలిపారు. జిడిఏ, ఏఎన్ఎం, జిఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్, పోస్ట్ బిఎస్సి నర్సింగ్ కోర్సులలో ఉత్తీర్ణత సాధించిన వారై ఉండాలని, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జూన్ 30వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం 9988853335, 8712655686, 8790118349 నెంబర్లకు సంప్రదించాలని ఆమె సూచించారు.

# మోడల్ నియోజకవర్గానికి దాతృత్వం అవసరం

**తాడేపల్లి గూడెం (మనసులో మాట జూన్ 1:**

మోడల్ నియోజకవర్గంగా తాడేపల్లిగూడెంను తీర్చిదిద్దడానికి దాతృత్వం అవసరమని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. సోమవారం తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయం వద్ద 45 మంది దివ్యాంగులకు తన గౌరవ వేతనం నుంచి ఒక్కొక్కరికి రూ.3 వేలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పీ4 తన ఒక్కడి వల్లే సాధ్యం కాదని, అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి పిలుపునిచ్చారు. తనకున్న దానిలో ఎదుటి వారికి భగవంతుని ఆశీస్సులు లభిస్తాయన్నారు. చాలా మంది దివ్యాంగులకు మానసిక ఆరోగ్యం బాగోకపోవడం తల్లిదండ్రులకు భారమని భావించకుండా ఈ సొమ్ము వారికి ఆసరాగా నిలుస్తుందన్నారు. మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి దాతృత్వం అవసరం అన్నారు. మరొక 17 మందికి పింఛన్లు అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. నియోజకవర్గంలో దివ్యాంగులందరికీ పింఛన్లు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. జనసేన ఒక సామాజిక వర్గానికి చెందిన పార్టీ అనే ప్రచారం సాగుతుందని, తమ పార్టీ పేద ప్రజల పార్టీ అని స్పష్టం చేశారు. కుల, మతాలను కలపాలనేది జనసేన పార్టీ ప్రధాన ఉద్దేశం అన్నారు. రాష్ట్ర టైలర్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి మాట్లాడుతూ సాయం చేసే పరిస్థితి లేని వారు స్తోమత ఉన్న వారిని ప్రోత్సహించాలన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ పారదర్శక పాలన, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను అభినందించారు. తాడేపల్లిగూడెంకు ఎయిర్ పోర్టు రావాలని కృతనిశ్చయంతో ఎమ్మెల్యే శ్రీనివాస్ పని



చేస్తున్నారన్నారు. కూటమి నాయకులు పండగ నిలవాలన్నారు. ఏలూరు డిపిఓ మల్లికార్జునరావు, తహశీల్దార్లు సునీల్ కుమార్ , సీఐలు ఆది ప్రసాద్, రవికుమార్, ఎక్సైజ్ సీఐ స్వరాజ్యలక్ష్మి, ఎస్సైలు దొరబాబు, మురళి, కూటమి నాయకులు పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, సజ్జా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై వైసీపీ ఆరోపణలు అర్థరహితం

- **బిజెపి సీనియర్ నాయకులు మోకా వెంకట సుబ్బారావు**



**అమలాపురం మనసులోమాట జూన్1:** అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం ప్రస్తుతం మెగా డీఎస్సీ2025పై విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళా కోరుతనానికి నిదర్శనమని బిజెపి సీనియర్ నాయకులు మోకా వెంకట సుబ్బారావు ఘాటుగా విమర్శించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదలచేస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించి, అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించిందన్నారు.దీంతో నిరుద్యోగులు కూటమి ప్రభుత్వాన్ని మెచ్చుకోవడం వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక పిచ్చెక్కి లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని వైసీపి నాయకులను మోకా సుబ్బారావు హెచ్చరించారు. వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కూటమి ప్రభుత్వం కల్పించడం ద్వారా తన నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ, ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకపోవడంతో లక్షలాది మంది అభ్యర్థులు తీవ్ర నిరాశకు గురయ్యారని సుబ్బారావు గుర్తు చేశారు. అలాంటి పార్టీ నాయకులు ఇప్పుడు మెగా డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు నూతనంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని సుబ్బారావు అన్నారు.

# పింఛన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎన్టీఆర్

- **రాష్ట్ర భవన ఇతర నిర్మాణ కార్మిక బోర్డు చైర్మన్ బాజ్జి**

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) జూన్ 1 :** పింఛన్ కార్యక్రమానికి రూ.35లతో ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. సోమవారం తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట, మాధవరం, వెంకట్రావుపాలెం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ తెలంగాణ, హర్యానాలో మినహా మిగిలిన రాష్ట్రాల్లో 500 నుంచి 1000 రూపాయలు మాత్రమే పింఛన్ అందజేస్తున్నారన్నారు. అత్యధికంగా ఆంధ్రప్రదేశ్లోనే రూ.4వేలు అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లతో వృద్ధుల కనీస అవసరాలు తీరతాయన్నారు. ప్రతీ నెలా నాలుగైదు గ్రామాలు తిరిగి పింఛన్లు పంపిణీ చేయడంతో పాటు ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. సెలవు రోజుల్లో ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పరిమి రవికుమార్, నియోజకవర్గ నాయకుడు ముప్పిడి రమేష్, శనగన శ్రీనివాస్ , కవులూరి పరిమళ, సూరిశెట్టి గణపతి తదితరులు పాల్గొన్నారు.



# అర్జీలలో నూటికి నూరుశాతం సంతృప్తికరమైన పరిష్కారం చూపాలి

- **అధికారులకు ఆదేశించిన కలెక్టర్**



**అమలాపురం(మనసులోమాట) జూన్ 1:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి, అదే అర్జీ మళ్లీ పునరావృతం కాకుండా నూటికి నూరు శాతం నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వేదికగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియా దేవి, డీఆర్ఓ వి. సుబ్బారావు, అమలాపురం ఆర్డీఓ జి. మమ్మీలు పాల్గొని, అర్జీదారుల నుండి వివిధ సమస్యలపై సుమారుగా 185 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక తో పాటు రెవెన్యూ క్లినిక్ల ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాల న్నారు. ప్రజల నుండి అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాల న్నారు.దరఖాస్తుదారులతో స్వయంగా మాట్లాడి, నిర్ణీత గడువులోగా సత్వర పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారికి పూర్తి సంతృప్తి కలిగేలా నాణ్యమైన ముగింపు పలకాలన్నారు. ఏదైనా సాంకేతిక లేదా చట్టపరమైన కారణాల వల్ల ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే, అందుకు గల స్పష్టమైన కారణాలను వివరిస్తూ లబ్ధిదారులకు అర్థమయ్యే రీతిలో ఎండార్స్‌మెంట్ ' ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని, ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులపై శాఖా పరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా సుపరిపాలనను ప్రజలకు చేరువ చేయాలని జాయింట్ కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధి యా దేవి అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రతి సోమవారం జిల్లా స్థాయి లో ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రణాళికాయుతమైన చొరవ చూపాలని స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

- **రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు**

**కాకినాడ (మనసులో మాట) జూన్ 1** ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు రాజ్యసభ సభ్యుడు టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు సానా సతీష్ బాబు సోమవారం పెన్షన్లు పంపిణీ చేశారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కార్పొరేషన్ పరిధిలో ఒకటవ డివిజన్ రమణయ్యపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్ అందజేసి, వారి యోగ క్షేమాలను తెలుసు కున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ప్రభుత్వం సామాజిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పారదర్శకంగా అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. లబ్ధిదారుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పేరాపత్తుల రాజశేఖర్ కర్రి పద్మశ్రీ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు మేకా లక్ష్మణ్ మూర్తి మాజీ కార్పొరేటర్ లోవబాబు తదితరులు పాల్గొన్నారు.



# 7వ స్కాలర్ షిప్ ప్రతిభా పరీక్ష

- **డా. కాదా వెంకట రమణ**



**కాకినాడ (మనసులో మాట) జూన్1** సత్య చారిటబుల్ ట్రస్ట్ సత్య స్కాన్స్ అండ్ డయాగ్నస్టిక్స్ సంయుక్తంగా ఉమ్మడి తూర్పు గోదావరి విజయనగరం శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు గురుకుల పాఠశాలలలో 10 వ తరగతిలో 90 శాతం అంత కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్ మెరిట్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కాదా వెంకటరమణ సోమవారం తెలిపారు. పరీక్ష వివరాలు జూన్ 7వ తేది ఉదయం 9 గంటల నుండి 10. 30 గంటల వరకు జరుగుతాయి తెలిపారు. పరీక్ష కేంద్రాల వివరాలు పరీక్షకు రెండు రోజుల ముందు విద్యార్థులకు తెలియ చేస్తామని ఆయన తెలిపారు . పరీక్ష విధానం బహుళ ప్రశ్నలు ఎంపిక. మొత్తం ప్రశ్నలు 60 మొత్తం మార్కులు 140 గా వుంటాయని అన్నారు. గణితం 20 ప్రశ్నలు 2 మార్కులు వంతున 40 మార్కులు. సైన్స్ 20 ప్రశ్నలు 2 మార్కులు వంతున 40 మార్కులు. సాంఘిక శాస్త్రం అండ్ సాధారణ జ్ఞానం 20 ప్రశ్నలు 3 మార్కులు వంతున 60 మార్కులు ఉంటాయి చెప్పారు . సిలబస్ పరీక్ష 10 వ తరగతి సిలబస్ సాధారణ జ్ఞానం (జనరల్ నాలెడ్జ్ ) ఆధారంగా నిర్వహించబడు తుందన్నరు. గణితం 20 ప్రశ్నలు సైన్స్ 20 ప్రశ్నలు, సాంఘిక శాస్త్రం అండ్ సాధారణ జ్ఞానం 20 ప్రశ్నలు ఉంటాయన్నారు. ధారణ సూచనలు అన్ని ప్రశ్నలు బహుళ ఎంపిక (ఆబ్జెక్టివ్ టైపు ) విధానం లో ఉంటుందన్నారు. విద్యార్థులు 10వ తరగతి ముఖ్యమైన అంశాలను పునశ్చరణ చేసుకోవాలని సాధారణ జ్ఞానం సమకాలీన అంశాలకు సంబంధించిన ప్రశ్నలు కూడా ఉండ వచ్చని ప్రతి ప్రశ్నను జాగ్రత్తగా చదివి సరైన సమాధానాన్ని ఎంపిక చేయాలని కోరారు. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని పరీక్షలో సాధించిన ప్రతిభ ఆధారంగా స్కాలర్ షిప్‌లు ప్రదానం చేయబడతాయ ని డా. కాదా వెంకట రమణ తెలిపారు . ఈ స్కాలర్‌షిప్ కార్యక్రమం విద్యార్థులలో విద్యా ప్రతిభను ప్రోత్సహించడం ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆర్మణం.. సంచలన తెలుగు దిన పత్రిక



### ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్...

# పేదలకు ఒక వరం

**తణుకు (మనసులో మాట),జూన్ 1:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పిలుపు మేరకు సోమవారం ఇరగవరం మండలంలోని రేలంగి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన చుక్కా సాయిబాబు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడం, వారికి గౌరవప్రదమైన జీవనం అందించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి మరింత మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం పనిచేస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఇతర అర్హులైన లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది.



## జెఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన జిబిఆర్ విద్యార్థులు





**అనపర్తి (మనసులో మాట) మే 1:**

దేశంలోని ప్రఖ్యాత ఐఐటీల్లో సీట్ల భర్తీకి నిర్వహించిన జెఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాలు సోమవారం విడుదల అయ్యాయి. ఈ ఫలితాల్లో అనపర్తి జిబిఆర్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాదించారని, జిబిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఆర్.ఎల్.స్వామి తెలియచేశారు. వివరాల ప్రకారం తమ విద్యార్థులు పిన్నెంటి జోష్ మనోహర్ ఓబిసి, పిడబ్ల్యూడి 225 ర్యాంక్, వానపల్లి మణికంఠ ఓబిసి 8115 ర్యాంక్ సాదించినట్లు తెలియచేసారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా మొత్తం లక్ష 80 వేల మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష కు హాజరు కాగా, ఈ పరీక్షల్లో గ్రామీణ ప్రాంతంలో సాధారణ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల జిబిఆర్ విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి కొండబాబు, విద్యార్థులకు తర్ఫీదును ఇచ్చిన అధ్యాపక బృందాన్ని తమపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అకడమిక్ డైరెక్టర్ గొలుగూరి జగన్నాథరెడ్డి ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ .పి.అబ్బాయి రెడ్డి ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సామాజిక భద్రత పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి

- **కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**



రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక భద్రత పింఛన్లను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రాహుల్ మీనా కోరారు. సోమవారం ఉదయం మేదర్ పేటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో గల లబ్ధిదారుల ఆధార్ కార్డులను పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా చెక్ చేసి పింఛన్ డబ్బులు అందించారు. అలాగే లబ్ధిదారులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్ పంపిణీ చేస్తున్నది లేనిదీ ఆరా తీశారు. అర్హులందరికీ పింఛన్లు అందజేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. నగరంలో పింఛన్ల పంపిణీ సజావుగా కొనసాగుతోందని.. ఎక్కడైనా లోపాలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. పేద వర్గాలకు ప్రభుత్వం నెల నెల క్రమం తప్పకుండా ఇంటి వద్దకే వచ్చి పింఛన్ పంపిణీ చేస్తుందన్నారు. జూన్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించే క్రమంలో నగరంలో 27,523 పింఛనుదారులకు ప్రభుత్వం రూ.12,26,24, 500లు విడుదల చేసిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సాయంత్రం లోపు శత శాతం పంపిణీ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట సెక్రటరీ శైలజవల్లి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై కలెక్టరేట్ ముట్టడి.. వైసీపీ ఆందోళన

- **డీఎస్సీలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలంటూ కలక్టరేట్ ను ముట్టడించి న వైసీపీ శ్రేణులు**

**అమలాపురం( మనసులోమాట) జూన్ 1:**




డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్ఆర్సీపీ యువజనవిద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సోమవారం అమలాపురంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన కార్యక్రమం చేపట్టారు.2025 సంవత్సరంలో నిర్వహించిన డిఎస్సీలో అవకతవకలు జరిగాయని మెరిట్ లిస్టులు ప్రకటించకుండా పోస్టింగ్ లు ఇవ్వడం తప్పు పడుతూ భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి వైసీపి నాయకయులు కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. నిరసన కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమం లో అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ



బొమ్మి ఇజ్రాయిల్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, రామచంద్రపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ పి.గన్నవరం అసెంబ్లీ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్ రాజోలు అసెంబ్లీ కోఆర్డినేటర్ పాముల రాజేశ్వరి దేవి చెల్లుబోయిన శ్రీను కటకం శెట్టి ఆదిత్య,సంసాని నాని కుడుపూడి భరత్ నక్కా చంద్రశేఖర్ సత్యం కాపు కేతా భానుతేజ వైయస్ఆర్సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# పింఛను పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి (మనసులో మాట) జూన్ 1:**

ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పంపిణీతో అర్హులైన లబ్ధిదారు కళ్ళల్లో ఆనందాలు కనపడుతున్నాయని జగ్గంపేట ఎమ్మెల్యే మరియు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్, టి డి పి ప్యాలెట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం మండలంలోని కే గోపాలపురం, ఎన్టీరాజాపురం గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రతినెలా ఒకటవ తేదీన క్రమం తప్పకుండా కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లను అందిస్తుంది అన్నారు. దాంతో లబ్ధిదారులు కుటుంబ సభ్యులపై ఎవరిపైన ఆధారపడకుండా దర్జాగా జీవించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరం లో లబ్ధిదారులకు పెన్షన్ అందజేసి ప్రారంభించామన్నారు. అలాగే ప్రతి నెల తాను నియోజకవర్గంలో పెన్షన్ల పంపిణీ చేస్తున్నామన్నారు. దాన్లో భాగంగానే ఈరోజు లబ్ధిదారు ఇళ్లకు వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, మరియు గండేపల్లి సొసైటీ అధ్యక్షులు కంటిపూడి సత్యనారాయణ (సత్తిబాబు) ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, జీను మణిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, కేతినబాబి, పరిమి రాజు, బూసి బాబు, పైలా వెంకన్న, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమం.. రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- **గుమ్మిలేరులో ఎంపీ హరీష్ మాధుర్ తో కలిసి పింఛన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**కొత్తపేట (మనసులో మాట) జూన్ 1**

ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం ఆలమూరు మండలం గుమ్మిలేరులో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ దేశంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోనే 41,656 మందికి సామాజిక, ఆర్థిక భద్రత కోసం పింఛన్లు అందిస్తున్నామని అన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించి రూ.18.30కోట్ల రూ, (18,30,88000) పంపిణీ జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీతో పేదల జీవితాలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని వ్యాఖ్యానించారు. జొన్నాడ ఫ్లైఓవర్ కాంట్రాక్టు రద్దు చేయాలని కోరాం జొన్నాడ ఫ్లైఓవర్ పనులు ఆలస్యం కావడం తీవ్ర బాధాకరమైన విషయమని పనుల జాప్యంపై అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ జొన్నాడ ఫ్లైఓవర్ పనుల గురించి ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణ బాబు, జాతీయ రహదారి ఉన్నతాధికారుల తో మాట్లాడటం జరిగిందన్నారు. జొన్నాడ ఫ్లైఓవర్ కాంట్రాక్ట్ పనులను రద్దుచేసి, కొత్త టెండర్లు పిలిచి పనులు అప్పగించాలని కోరామన్నారు. ఈ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. తక్షణమే సర్వీస్ రోడ్లను మంజూరు చేసి,వెంటనే నిర్మించాల్సిందిగా కోరామన్నారు. త్వరలోనే ఈ పనులన్నీ ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. రావులపాలెంలో ఆక్రమణల తొలగింపు తర్వాత సర్వీస్ రోడ్లు,డ్రైన్లు నిర్మాణం చేయాలని కోరామన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సైతం సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు.





## చంద్రబాబును కలిసిన పెద్దాపురం ఎమ్మెల్యే రాజప్ప

**పెద్దాపురం (మనసులో మాట) జూన్ 1:**

ముఖ్యమంత్రి చంద్రబాబు కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ పర్యటన సందర్భంగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయలచిన రాజప్ప ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తుని నియోజకవర్గంలోని సోమవారం పర్యటనకు వచ్చారు. పెద్దాపురం నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే చినరాజప్ప ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ పరిస్థితులపై చంద్రబాబుకు వివరించినట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే చినరాజప్ప వెంట ఎమ్మెల్యే తనయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగు కూడా పాల్గొన్నారు. అభివృద్ధి సంక్షేమల విశిష్టతను ప్రజలకు చాటి చెబుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్, ఆ పార్టీ నేతలు సాగిస్తున్న అసత్య ప్రచారాలపై ప్రజలకు వాస్తవాలను వివరించేలా కృషి చేయాలని చంద్రబాబు ఆదేశించినట్లు తెలిపారు.



## ఎల్నినో ప్రభావంపై రైతులను అప్రమత్తం చేయాలి

- **పీజీఆర్ఎస్ లో బీజేపీ నేతల విజ్ఞప్తి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**

ఎల్నినో ప్రభావంపై వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ ఆందోళన వ్యక్తపరిచిన నేపథ్యంలో ఖరీఫ్ లో రైతులు నష్టపోకుండా ప్రణాళికలు సిద్ధం చేసి వారికి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని పీజీఆర్ఎస్ లో కలెక్టర్ కి బీజేపీ 'జనతా వారధి' నేతలు వినతి పత్రం సమర్పించారు. చెరువులు, కాలువలు సాగునీటి నిర్వహణ మొదలగు వాటిపై అధికారులు ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకుని రైతులకు ప్రయోజనకరంగా ఉండే విధంగా వ్యవహరించాలని కోరారు. "పంట ప్రణాళికలో జాగ్రత్త నీటి నిర్వహణలో ముందుచూపు" తో రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఏకీకృత మార్గదర్శకాలను విడుదల చేయాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, నీటి పొదుపు పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ధవలేశ్వరం ప్రాంతంలో గోదావరి పరిసర ప్రాంతాలలో నదీ జలాల కాలుష్యాన్ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామ కృష్ణంరాజు, రజని, జనతా వారధి కో కన్వీనర్ లు యానాపు ఏసు, సత్య ప్రసాద్, సూర్యకిరణ్, బీజేపీ నాయకులు షేక్ షాహిద్, కొండలరావు, లక్ష్మీ సంతోషి, ఒంటెద్దు స్వామి, మీనాక్షి బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వాడపల్లిలో భక్తుల సౌకర్యార్థం బస్సును సమకూర్చిన కెనరా బ్యాంకు

- **ఆలయం వద్ద రూ.91.45 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు**
- **వాడపల్లి అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదన్న ఎమ్మెల్యే బండారు**

**కొత్తపేట (మనసులో మాట) జూన్ 1**

కోనసీమ తిరుమల వాడపల్లి మరో తిరుమలగా భాసిల్లుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వెంకటేశ్వర అలయ నికి వచ్చే భక్తులకు ఉచిత బస్సు కల్పించాలని అలయం భావించడం, కెనరా బ్యాంకు ముందుకు వచ్చి సీఎస్ఆర్ నిధులతో రూ.32లక్షలతో బస్సును బహుకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సోమవారం కెనరా బ్యాంకు, రావులపాలెం శాఖ ఆలయానికి బహూకరించిన రూ.32.00 లక్షల బస్సును ఆయన కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, అలయ పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సభ్యులు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు తదితరులతో కలిసి ప్రారంభించారు. ముందుగా స్వామి నిదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సభ్యులు, డిప్యూటీ కమిషనర్ సూర్య చక్రధర్ రావు, అభివృద్ధి విశేషంగా కృషి చేస్తున్నారని అభినందించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భక్తుల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారన్నారు. హెటిరో డ్రగ్స్, రూ.70 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మరొకరు మినరల్ వాటర్ ప్లాంట్ సమకూర్చడం జరిగిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్, భారతీయ విద్యా భవన్ వారు రూ.1.50 కోట్లతో అన్నదాన భవనానికి కావలసిన సెంట్రలైజ్డ్ కిచెన్, టేబుల్స్ మొదలైనవి సమకూర్చడం జరుగుతుందన్నారు. వాడపల్లి అభివృద్ధికికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. శ్రీనివాసం 1 పనులు చేపట్టామన్నారు. శ్రీనివాసం 2 నిర్మాణానికై టీటీడీ నిధుల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సైతం తాను తీసుకెళ్లడం జరిగిందన్నారు.



## అర్హులందరికీ పింఛన్లు

**సామర్లకోట ( మనసులో మాట) జూన్ 1:**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం పింఛన్లను అందిస్తుందని గౌడ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ అన్నారు. సోమవారం సామర్లకోటలో పింఛన్ల పంపిణీ నిర్వహించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో సామాజిక పింఛన్ల పంపిణీ నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ₹4000 పింఛన్ అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కన్వీనర్ అడబాల కుమారస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర, కాపువరపు కుమార్, గోల్టి సత్యనారాయణ, పడాల వీరబాబు, సామర్లకోట ఏఎంసీ చైర్మన్ అందుగుల మణికుమారి జార్జి చక్రవర్తి, నిమ్మకాయల కిరణ్, కాళ్ల రవీంద్ర, అరుణవంశి తదితరులు పాల్గొన్నారు



మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆర్మ్సలం.. సంచలన తెలుగు దిన పత్రిక



## "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి (మనసులో మాట), జూన్ 1:**

అనపర్తి మండలం చినపొలమూరు ఎన్టీఆర్ మూలారెడ్డి దేవ స్థానం కాలనీలో "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్లు పంపిణి కార్యక్రమంలో భాగంగా అనపర్తి మండలానికి సంబంధించి నూతనంగా మంజురైన, వితంతు పెన్షన్స్ ను 8 మంది లబ్దిదారులకి అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఈరోజు ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మనం ఈ చినపొలమూరు గ్రామంలో అనపర్తి మండలానికి సంబంధించి ప్రారంభించుకోవడం జరిగిందని, ముఖ్యంగా కొత్తగా వితంతు పెన్షన్స్ ఏవైతే వచ్చినాయో అవి ఎనిమిది మందికి ఇక్కడ పంపిణీ చేయడం, అదేవిధంగా మిగిలిన గ్రామాల్లో కూడా ఆల్మోస్ట్ ఉదయమే మొదలుపెట్టి ఈ పంపిణీ కార్యక్రమాన్ని దాదాపుగా పూర్తి చేయడం జరిగిందని, అదే విధంగా వికలాంగుల పెన్షన్ ని 3000 నుంచి 6000 రూపాయలు చేయడం జరిగింది. మరల తొందరలోనే కొత్త పెన్షన్లు మంజూరు చేసి ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సిద్ధంమవుతా ఉంది. మరి గత ఐదు సంవత్సరాల పాటు ఎక్కడైనా ఒక 100 మీటర్లు రోడ్డు వేస్తే దానికి ఆర్చి నిర్మాణం చేసుకోవడం తప్పించి ఎక్కడ అభివృద్ధి చేసిన పరిస్థితి లేదు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పెద్ద ఎత్తున కూటమి అభ్యర్థులని గెలిపించినట్టయితే గ్రామాల్లో మనం పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకోవడానికి వెసులుబాటు కలుగుతుందన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం కూటమి నాయకులు,చినపొలమూరు ఎన్టీఆర్ మూలారెడ్డి దేవస్థానం కాలనీ గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు , అధికారులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించిన గణేష్ కుమార్

**అనపర్తి (మనసులో మాట) జూన్ 1:**

సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాల్లో అనపర్తి ఎమ్.ఎన్.ఆర్ ఐఐటి అండ్ నీట్ అకాడమీ విద్యార్థి ఎం.గణేష్ కుమార్ 9524 ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి విలేకరులకు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులతో కూడా జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం పట్ల ఎమ్.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గణేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## ఆగని ఇసుక 'అక్రమ' వ్యాపారం..

### పట్టించుకోని ప్రభుత్వ ఆదేశాలు..

- **-ఇసుక లారీ డ్రైవర్ల దూకుడు వ్యవహారంపై బీజేపీ శ్రేణుల ఆగ్రహం**
- **-కాటవరంలో రోడ్డు పై బైఠాయించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, నాయకులు, కార్యకర్తలు**
- **-చర్యలు తీసుకుంటామని పోలీసుల హామీతో ఆందోళన విరమణ**





**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**

ఒకవైపు ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణ రంగం అభివృద్ధి చెందాలనే ఆలోచనతో ప్రజలకు ఇసుకను తక్కువ ధరలకే అందించాలని రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆలోచన చేస్తుంటే మరొక వైపు అక్రమదారులు ఇసుక అక్రమ రవాణాతో ప్రజలను రోడ్డు ప్రమాదాలలోకి నెట్టుతున్నప్పటికీ సంబంధిత మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు తమకి పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇసుక ర్యాంపుల నుంచి లారీలు వేగంగా రోడ్డుపైకి వస్తూ లారీలలో ఉన్న ఇసుకను రోడ్డు పొడవునా జార విడవడంతో ఆ రోడ్డు మార్గంలో సైకిల్, మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న వారు అదుపుతప్పి జారి ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు పై పేరుకు పోయిన ఇసుకను తొలగించడం లేదు. అలానే రోడ్డుకి ఆనుకునే ఇసుకను డంపింగ్ చేయడం వలన గాలికి ఇసుక ఎగిరి ప్రయాణికుల కళ్లలో పడటం వలన ప్రమాదాలకు గురవుతున్నారు. గత (మే) నెల 31 మే తేదీ సాయంత్రం నుండి ఇసుక త్రవ్వకాలు, రవాణా నిషేధించినప్పటికీ నిన్న అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం వరకూ నదిలో ఇసుకను అక్రమంగా భారీ యంత్రాలతో త్రవ్వి లారీల ద్వారా రవాణా చేశారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీలు బీజేపీ నాయకుడు మట్టాడి రమణ ప్రయాణిస్తున్న కారు మీదకి రావడంతో.. అదుపుతప్పిన మట్టాడి రమణ కారు ఆ మార్గంలో ప్రయాణిస్తున్న మరొక వాహనాన్ని ఢీ కొట్టింది. గాయాల పాలైన మట్టాడి రమణ బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్న బీజేపీ కార్యకర్తలపైనే ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీ డ్రైవర్లు దురుసుగా వ్యవహరించారు. ఇదే విషయంపై 10 లారీలపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఆ లారీలను పోలీసులు వదిలిపెట్టేశారని చెబుతున్నారు. ఈ విషయాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్రకి తెలియజేయగా వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మట్టాడి రమణను పరామర్శించారు. బీజేపీ కార్యకర్తలు ప్రజలతో కలిసి వెంటనే రోడ్డు పై బైఠాయించి నిరసన తెలియజేశారు. మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు ఇసుక అక్రమ వ్యాపారస్తులు పడేసే సొమ్ముకు ఆశపడకుండా అవినీతి మత్తును వదిలి ప్రజల క్షేమం కోసం పని చేయాలని నినాదించారు. రోడ్డు పై పేరుకు పోయిన ఇసుక మేటలను వెంటనే తొలగించాలని, ఇసుక నిల్వలను రోడ్డుకి దూరంగా ఉంచాలని, ఇసుక అక్రమ త్రవ్వకాలను అరికట్టాలని డిమాండు చేశారు. ఈ నిరసనతో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్రతో సంప్రదింపులు జరిపారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, నిరసన విరమించుకోవాలని కోరగా.. ప్రజల కోసం ట్రాఫిక్ ఇబ్బంది కలగకూడదని పిక్కి నాగేంద్ర నిరసనను విరమించుకున్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ నాయకులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా ప్రయోజనాల కోసం కృషి చేస్తుంటే.. కొంతమంది అధికారులు అక్రమ ఇసుక రవాణా వ్యాపారులతో చేతులు కలిపి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూరుస్తున్నారన్నారు. ఇసుక రవాణాలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా రోడ్డుపై ఇసుకను జారవిడిచి ప్రజలు ప్రమాదాలకు గురయ్యేలా నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నారన్నారు. స్టాక్ పాయింట్ నిర్వహణ ప్రమాదకరంగా ఉందన్నారు. ఈ నిరసన ప్రారంభం మాత్రమేనని, అధికారుల వ్యవహారంలో మార్పు రాకపోతే, ప్రజలను మరింత బాధపెట్టాలని చూస్తే కనుక ఊరుకునేది లేదని, ప్రజల తరుపున పోరాటానికి ఎన్డీఏ (బీజేపీ టీడీపీ జనసేన కూటమి) ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అవినీతి అధికారులను పిక్కి నాగేంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీతానగరం మండల అధ్యక్షుడు రాపాక వెంకట లక్ష్మీ, నాయకులు గూడపాటి జయరామ్, ఖండవల్లి సాయి, మేడిపూడి సూర్య కుమారి, కరోతి లక్ష్మీ, తడవర్తి ఫణీంద్ర గుప్తా, పార్చ ఆశిష్, నక్కా కిషోర్, నేదునూరి పోసియ్య, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అధిక మొత్తంలో పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

- **రూ.4 వేలు నుండి రూ.15 వేలు పెన్షన్ ఇస్తున్న ఘనత చంద్రబాబుదే**
- **ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**గోకవరం (మనసులో మాట), జూన్ 1 :**

దేశంలోనే అధిక మొత్తంలో పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని, రూ.4 వేలు నుండి రూ.15 వేలు పెన్షన్ ఇస్తున్న ఘనత చంద్రబాబుదేకే దక్కుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. సంక్షేమాన్ని,అభివృద్ధిని సమపాలల్లో ముందుకు తీసుకువెళ్లగలిగిన సత్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే ఉందని ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్, టిడిపి పొలిట్ సభ్యుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా సోమవారం గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో ఎమ్మెల్యే నెహ్రూ వృద్ధులకు, వికలాంగులకు ఇంటికి వెళ్లి ఆయన స్వయంగా పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ దేశంలోనే పెన్షన్ అధిక మొత్తంలో ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే నన్నారు. ఒకేసారి రూ.4వేలు రూపాయలు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందన్నారు. అదేవిధంగా రూ. 15 వేలు వరకు చంద్రబాబు నాయుడు పెన్షన్ అందిస్తున్నారని ఇది దేశానికే తలమానికమని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, జగ్గంపేట మండల కన్వీనర్ జీను మణిబాబు, తిరుమలయపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పురంశెట్టి శివాజీ,మండల ప్రధాన కార్యదర్శి భరత్, భూపతిపురం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము, ఉంగరాల గణేష్, దొరబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# పొగాకు మానేద్దాం- ఆరోగ్యాన్ని గెలుద్దాం

- **పొగాకు ఉత్పత్తులకు యువత, ప్రజలు దూరంగా ఉండాలి**
- **ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ**
- **-డాక్టర్ ఎన్ వసుంధర**




**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాజమహేంద్రవరంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి బొమ్మూరు జంక్షన్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసుంధర, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ వసుంధర మాట్లాడుతూ పొగాకు వినియోగం ప్రపంచ వ్యాప్తంగా ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారిందన్నారు. సిగరెట్లు, బీడీలు, గుట్కా, పాన్ మసాలా తదితర పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక ప్రాణాంతక సమస్యలు సంభవిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవరుచుకుని పొగాకు ఉత్పత్తులకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. పొగాకు వినియోగాన్ని నిరోధించడంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. 'పొగాకు మానేద్దాం ఆరోగ్యాన్ని గెలుద్దాం' అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈగల్ టీం నోడల్ అధికారి, సీఐ పీవీ సూర్యమోహన్ రావు మాట్లాడుతూ పొగాకు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. పొగాకు వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతోందన్నారు. యువత మాదక ద్రవ్యాలు, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ధూమపానం కారణంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. దేశంలో పొగాకు వినియోగం కారణంగా సంభవిస్తున్న మరణాల శాతం ఆందోళనకరంగా ఉందన్నారు. ముఖ్యంగా 15 నుంచి 24 సంవత్సరాల వయస్సు గల యువతలో పొగాకు వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. సిగరెట్ పొగలో వేలాది హానికర రసాయనాలు ఉండి అవి నోరు, గొంతు, ఊపిరితిత్తులు, జీర్ణాశయం తదితర అవయవాల క్యాన్సర్‌కు కారణమవుతున్నాయని వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పొగాకు ఉత్పత్తులను విక్రయించడం చట్ట రీత్యా నేరమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పొగాకు నియంత్రణ కార్యక్రమం సోషల్ వర్కర్ ఎం అర్జున్ రావు మాట్లాడుతూ ధూమపానం మాత్రమే కాకుండా పాసివ్ స్మోకింగ్ కూడా తీవ్ర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని చెప్పారు. ముఖ్యంగా గర్భిణీలు, చిన్నారులు పొగాకు పొగ ప్రభావానికి గురైతే ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వివరించారు. పొగాకు వినియోగ నిర్మూలన కోసం ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, ఈగల్ టీం సీఐ పీవీ సూర్యమోహన్ రావు, ఎస్ఐ నరేష్ కుమార్, డెమో అధికారి సత్యవతి, ఎపిడిమియాలజిస్ట్ సుదీర్ బాబు, సైకాలజిస్ట్ రాజు, జిల్లా పొగాకు నియంత్రణ కార్యక్రమం సోషల్ వర్కర్ ఎం అర్జున్ రావు, ఎన్‌హెచ్ఎం సిబ్బంది, పోలీసు సిబ్బంది, బ్రహ్మకుమారి సమితి సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగ యువకుడిని ఆప్యాయంగా పలకరించిన సీఎం చంద్రబాబు

**తుని (మనసులో మాట) జూన్ 01**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో చామవరం లో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఒక దివ్యంగా యువకుడిని ఆప్యాయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలకరించారు. స్వయంగా వచ్చి భుజంపై చేయి వేసి ఫోటో దిగటంతో సంతోషంతో ఉప్పొంగి పోయిన దివ్యాంగ యువకుడు మీరు అంటే అతనికి ఎంతో అభిమానమని ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపిన దివ్యాంగ యువకుడి తల్లితండ్రులు తెలియజేశారు. ప్రభుత్వం తరపున ఆ దివ్యాంగ యువకుడికి సహకారం అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన సీఎం చంద్రబాబు అనంతరం ప్రజా వేదిక సమీపంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు.తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన శాఖల ద్వారా సాగవుతున్న పంటల గురించి వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం మైక్రో న్యూట్రియంట్స్ తో పాటు ప్రకృతి సేద్యం పెంచేందుకు కృషి చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## తల్లి జ్ఞాపకార్థం రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ

- **జగదీశ్వరరావు సేవలపై పలువురు అభినందనలు**

**తాళ్ళరేవు, (మనసులో మాట) జూన్ 1:**

కన్న తల్లిదండ్రులను బ్రతికుండగానే పట్టించుకోని కొడుకులు ఉన్న నేటి రోజులలో చనిపోయిన తల్లి జ్ఞాపకార్థం గత ఆరేళ్లుగా సేవా కార్యక్రమాలు చేస్తున్న దడాల జగదీశ్వరరావును పలువురు అభినందిస్తున్నారు. జార్జిపేట గ్రామపంచాయతీ కి చెందిన దడాల జగదీశ్వరరావు మాతృమూర్తి దడాల వెంకయ్యమ్మ ఆరేళ్ల క్రితం మృతిచెందారు. ఆమె ఆరవ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు, వైఎస్ఆర్సిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దడాల జగదీశ్వరరావు సోమవారం స్థానిక సామాజిక ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. జడ్పిటిసి సభ్యుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కాధా గోవింద్ కుమార్ చేతుల మీదుగా వీటిని అందజేశారు. సుమారు 60 మంది రోగులకు అందజేశారు. తన మాతృమూర్తి వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జగదీశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కొపనాతి నాగరాజు, వెంటపల్లి నూకరాజు, పెయ్యల శ్రీనివాస్, పెట్ల సూర్యనారాయణ రాజు, చిట్టూరి చలపతి, కామాడి భైరవ మూర్తి, పేర్ని ఆదినారాయణమూర్తి, సీలి రాజు, నేల శ్రీనుబాబు, జనిపల్లి దుర్గేశ్వరరావు, మట్టపర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## నీలం సంజీవరెడ్డికి ఎమ్మెల్యే నల్లమిల్లి ఘన నివాళి

**అనపర్తి (మనసులో మాట), జూన్ 1:**

అనపర్తి మండలం రామవరంలో ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా, లోక్సభ స్పీకర్గా ,రాష్ట్రపతి గా భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ నీలం సంజీవరెడ్డి వర్ధంతి సందర్భంగా నీలం సంజీవరెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం కూటమి నాయకులు, రామవరం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## క్షయ వ్యాధి నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

**గోకవరం (మనసులో మాట), జూన్1:**

గోకవరం మండలం గుమ్మాల్లదొడ్డి గ్రామంలో సోమవారం 100 రోజుల టీబి ముక్త్ భారత్ అభియాన్ జన్ భగీదారి కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పీహెచ్ సి వైద్యాధికారి తిరన్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అంతానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదని మందులతో చికిత్స చేసి నయం చేయవచ్చని అవగాహన కల్పించారు.. మండలంలో ఎంపిక చేసిన హైరిస్క్ గ్రామాలలో మొబైల్ హ్యాండ్, హెల్డ్ ఎక్సరే మెషిన్ తో ఎక్సరేలు తీయడం జరుగుతుందన్నారు. గ్రామంలో వారికి స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి ఎక్సరేలతో పాటు నాట్ టెస్టులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. టి. ఎస్ శ్రీనివాస్ , ఎస్. టి. ఎల్. ఎస్ అమృత, ఎమ్. ఎల్. హెచ్. పి జానకి, ఏ. ఎన్. ఎమ్ సుధారాణి, ఆశాలు సత్యవేణి, యు.దేవి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్మలజం.. సంచలన తెలుగు దిన పత్రిక




# జూన్ 10లోగా మడ అడవుల విస్తీర్ణంపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

- : కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం(మనసులోమాట) జూన్1:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి రాకుండా, అటవీ శాఖ ఆధీనంలో లేని నదీ పరివాహక ప్రాంతాల, చిత్తడి నేలల్లో విస్తరించి ఉన్న మడ అడవుల విస్తీర్ణాన్ని ఖచ్చితంగా లెక్కించి, సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అమరావతి నుండి రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రిజర్వ్ ఫారెస్ట్ వెలుపల, నదీ పరివాహక చిత్తడి నేలల్లో అటవీ శాఖ నియంత్రణలో లేని మడ అడవుల సంరక్షణ, వాటి విస్తీర్ణం గుర్తింపు పై ఈ సందర్భంగా ఆమె రెవెన్యూ, అటవీ, సర్వే శాఖల అధి కారులతో ఉన్నత స్థాయి సమీక్ష జరిపారు.

వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక అధికారులతో అత్యవసర సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వ్ ఫారెస్ట్ వెలుపల ఉన్న మడ అడవుల రక్షణకు, వాటి విస్తీర్ణాన్ని ఖచ్చితంగా అంచనా వేయ డానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా అటవీ శాఖ, ల్యాండ్ రికార్డ్స్ సర్వే రెవెన్యూ అధి కారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో జాయింట్ సర్వే నిర్వహిం చాలని ఆదేశించారు. నదీ పరివాహక ప్రాంతాల్లోని చిత్తడి నేలల్లో విస్తరించి ఉన్న మడ అడవుల విస్తీర్ణాన్ని శాస్త్రీయంగా లెక్కించి, ఈ నెల 10వ తేదీ నాటికి తుది నివేది కను సిద్ధం చేసి సమర్పిం చా లని ఆదేశించారు.

# నూజివీడు పట్టణంలో
## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**నూజివీడు (మనసులో మాట) జూన్ 1:**



నూజివీడు పట్టణ పరిధిలోని ట్రిపుల్ ఐటీ కళాశాల సమీపంలో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై, విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించినట్లు నూజివీడు రూరల్ సీఐ ఐవీ నాగేంద్ర కుమార్ తెలిపారు. నూజివీడులో ఆయన సోమవారం సాయంత్రం మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశంతో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో పేకాడుతున్న 13 వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 9,35,600 ల రూపాయల నగదు, 20 సెల్ ఫోన్లు, 5 బైకులు, 1 కారు లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నూజివీడు సర్కిల్ పరిధిలో పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అణువణువు డ్రోన్ కెమెరాల నిఘా నిత్యం కొనసాగుతుందన్నారు. పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.



# తుని ఎమ్మెల్యే యనమల దివ్యకు సీఎం చంద్రబాబు ప్రశంసలు

**తుని (మనసులో మాట) జూన్ 01**

తుని నియోజకవర్గ అభివృద్ధికి శ్రామికురాలిగా రేయింబవళ్ళు పనిచేస్తున్న ఎమ్మెల్యే యనమల దివ్య పై ప్రశంసల వర్షం కురిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ప్రగతి పథంలో నడిపిస్తానని భరోసా ఇచ్చారు.సీఎం కురిపించిన వరాల జల్లు మత్స్య కారుల జీవన ప్రమాణాలు మెరుగు పడేందుకు ఊతం ఇస్తాయి.పెరుమాళ్ళపురం సమీపంలో అమీనాబాద్ వద్ద ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చేపల వేటకు వెళ్ళే గంగపుత్రులకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.సముద్ర తీర ప్రాంతం అభివృద్ధితో మంచి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

# విద్యుత్ లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

- వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు చొరవతో
- నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు
- కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**ఎటపాక(మనసులో మాట), జూన్ 1 :**

పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట గ్రామంలో గత కొంతకాలంగా ఉంటున్న విద్యుత్ లో వోల్టేజ్ సమస్యకు సోమవారం నాడు పరిష్కారం లభించింది. విద్యుత్తు లో వోల్టేజ్ తో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు ఆ సమస్యను ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడటంతో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. దాంతో గౌరీదేవిపేట గ్రామస్తుల లో వోల్టేజ్ సమస్య తీరిందని వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరావు అన్నారు. ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళటమే ఆమె సత్వరమే స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు , వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావుకు , ఎటపాక మండల విద్యుత్ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము , మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు , ఉపసర్పంచ్ నరసింహారావు , తెలుగుదేశం నాయకులు చంద్రు రాజా , ముక్కెర భద్రరావు , ఎస్కె రఫీ , దారోగా రామారావు , మల్లెల లక్ష్మణరావు , గొడుగు హరినాథ్ , గొల్లపల్లి నారాయణ , కాసర్ల మల్లేశ్వరరావు , గ్రామస్తులు పాల్గొన్నారు.






# లోకేష్ బాబూ..
## న్యాయం చేస్తావా రాజీనామా చేస్తావా

**తాళ్ళరేవు (మనసులో మాట) జూన్ 1:**



డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేస్తావా లేక రాజీనామా చేస్తావా లోకేష్ బాబు అంటూ వైఎస్సార్ సీపీ నాయకుడు, పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి వుంగరాల సంతోష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన తాళ్లరేవులో విలేకరులతో మాట్లాడుతూ డీఎస్సీ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలను ఖండిస్తూ, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమం ఉద్దేశించి వుంగరాల సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు డీఎస్సీ అభ్యర్థులకు అండగా నిలబడేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. డీఎస్సీ అభ్యర్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. యువతకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగిస్తాము అన్నారు. మెగా డిఎస్సీ అని చెప్పి దగా డిఎస్సీ చేశారని, స్పోర్ట్స్ కోటా సీట్లు అమ్ముకుని సొమ్ములు చేసుకుంటున్నారని ఇకనైన విచారణ జరిపి అభ్యర్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో విద్యాశాఖ మంత్రిగా లోకేష్ దిగిపోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు మిండగుదిటి శిరీష్, జిల్లా ఐటీ విభాగం అధ్యక్షుడు తోరం గౌతం, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు పందిరిపల్లి అమర్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి గుణిపే విష్ణు, ముమ్మిడివరం నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు పందిరిపల్లి రాజేష్, యువజన విభాగం, విద్యార్థి విభాగం నాయుకుడు గంటా దిలీప్ కుమార్, పాము మధు, బళ్ల దుర్గాప్రసాద్, పినపోతు హరి కృష్ణ, వల్లిపూడి సతీష్ కుమార్, సరెళ్ల చిన్నరాజా, కోరుకొండ చంటి, కోరుకొండ రాజు, కాశీ విజయ్, మేడిశెట్టి విజయ్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారని సంతోష్ తెలియజేశారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఐక్యలక్ష్యం.. సంచలన తెలుగు దిన పత్రిక

# టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకార వేతనాలు

- కుల సంఘాల ద్వారా సామాజిక అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- కొత్తపేట (మనసులో మాట )జూన్ 1

కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో కాపు ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి కుల సంఘాలు సానుకూల పాత్ర పోషించాలని, విద్య, ఉపాధి, సామాజిక సేవల వంటి అంశాల్లో ముందుండి సేవలు అందించడం మంచి పరిణామమని అన్నారు. కుల సంఘాల ఏర్పాటు అనేది ఇతర కులాలకు వ్యతిరేకం కాదని, తమ వర్గ అభివృద్ధి కోసం సమష్టిగా పనిచేసే వేదికగా వాటిని చూడాలని సూచించారు. సమాజంలో ప్రతిభావంతులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది యువతకు స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు.

**12 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఎమ్మెల్యే సహకారంతో పెరిగిన ఆర్థిక ప్రోత్సాహం**

10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది విద్యార్థిని, విద్యార్థులను సభ వేదికపై ఘనంగా సత్కరించారు. వారికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా స్కాలర్‌షిప్‌లు అందజేశారు. వాస్తవానికి ఒక్కో విద్యార్థికి రూ.3,500 చొప్పున అందించాలని కాపు ఉద్యోగ సంఘం నిర్ణయించగా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఒక్కో విద్యార్థికి రూ.5,000 చొప్పున అందించాలని నిర్ణయించారు. ఇందుకు అవసరమైన అదనపు రూ.1,500ను ప్రతి విద్యార్థికి తన సొంత నిధుల నుంచి అందజేసినట్లు సంఘ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే చూపిన ఈ ఉదారతకు సంఘ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



**పదోన్నతులు పొందిన ఉద్యోగులు, డీఎస్సీ విజేతలకు ఘన సత్కారం**

ఈ సందర్భంగా ఉద్యోగ జీవితంలో పదోన్నతులు పొందిన పలువురు ఉద్యోగులను, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన యువతను, ఇటీవల పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సంఘం తరపున ఘనంగా సత్కరించారు. వారికి శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి వారి సేవలను కొనియాడారు. వచ్చే ఏడాది మరింత భారీ స్థాయిలో కార్యక్రమం నిర్వహించాలి సత్కార గ్రహీతలను అభినందించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాట్లాడిన కాపు ఉద్యోగ సంఘం నాయకులు, విద్యార్థుల కోసం అదనపు ఆర్థిక సహాయం అందించి స్కాలర్‌షిప్ మొత్తాన్ని పెంచిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యాభివృద్ధి కోసం ఆయన చూపుతున్న చొరవ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు ఉద్యోగ సంఘం నాయకులు, సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉద్యోగులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## పోలీసు పీజీఆర్ఎస్ నిర్వహించిన ఎస్పీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టం", (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తూర్పు గోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెను వెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చారు. నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం" కార్యక్రమానికి 29 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు.

## మున్సిపల్ కార్యాలయంలో పీజీఆర్ఎస్

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) జూన్ 1 :**

తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణ, మేనేజర్ రవి సుధాకర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటి పన్ను, నీటి సరఫరా, మురుగు కాలువలు, వీధి దీపాలు, పింఛన్లు, లే అవుట్, జనన మరణ ధ్రువపత్రాల జారీపై 12 ఫిర్యాదులు అందినట్లు వారు వివరించారు. టీపీవో జగదీష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.







# జిల్లా వైసిపి బీసీ సెల్

## జనరల్ సెక్రెటరీగా వీరమల్లు శ్రీనివాస్

**మండపేట (మనసులో మాట) జూన్ 1**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి బీసీ సెల్ జనరల్ సెక్రెటరీగా వీరమల్లు శ్రీనివాసు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండపేట విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు మండపేట విజయలక్ష్మి నగర్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను కలిశారు. తోట ను సంఘం తరపున ఘనంగా సత్కరించారు. జిల్లా వైసిపి బీసీ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమితులైన వీరమల్లు శ్రీనివాసును తోట త్రిమూర్తులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండపేట వైసిపి టౌన్ కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురం శ్రీనివాస్, జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు పిల్లా వీరబాబు, రాష్ట్ర వైసిపి ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ వల్లూరి రామకృష్ణ, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు జె సి ప్రసాద్, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పట్నాల శ్రీనివాస్, మండపేట కార్పెంటర్ సంఘం అధ్యక్షులు గోడి సుబ్రహ్మణ్యం, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బదిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండపేట విద్యార్థికి ఐఐటీలో 1230వ ర్యాంకు

**మండపేట (మనసులో మాట) జూన్ 1**

మండపేట పట్టణంలో నివసిస్తున్న సానబోయిన నిహంత్ లక్ష్మణ్ సోమవారం వెలువడిన ఐఐటి ఫలితాల్లో 1230వ ర్యాంకు ను సాధించాడు. చిన్నతనం నుండి కష్టపడి చదివి టెన్త్, ఇంటర్లో కూడా మంచి మార్కులు సాధించాడు.నిహంత్ లక్ష్మణ్ రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదివాడు. లక్ష్మణ్ తండ్రి దుర్గారావు మండపేటలో వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. లక్ష్మణ్ ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు తోపాటు పలువురు అతని అభినందించారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్ అవుతానని లక్ష్మణ్ తెలిపారు.



## అనపర్తి అగ్నిమాపక అధికారిగా పలివెల శ్రీనివాసరావు

**అనపర్తి (మనసులో మాట), జూన్ 1:**



అనపర్తి అగ్నిమాపక అధికారిగా పలివెల శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అమలాపురం,రాజమహేంద్రవరం, మండపేట, కొత్తపేట ,జగ్గంపేట తదితర ప్రాంతాలలో వివిధ హోదాలలో సేవలందించాని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల ఆస్తులు, ప్రాణాలు కాపాడడం తమ శాఖ లక్ష్యమన్నారు, అత్యవసర సేవలు కోసం 08857 227 201 లేదా 101 కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని, అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

## ఎరువుల పంపిణీలో పారదర్శకతకు క్యూ ఆర్ కోడ్ ఆధారిత కొత్త పాస్ వ్యవస్థ



- **రిటైలర్లు, సహకార సంఘాల ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం**

**కాజులూరు మనసులో మాట జూన్ 1**

రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా మరియు రైతు కేంద్రితంగా మార్చేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలు చేయనున్న నూతన
క్యూ ఆర్ కోడ్ ఆధారిత పాస్ (పాయింట్ ఆఫ్ సేల్) వ్యవస్థపై సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల ప్రతినిధులు, ఎరువుల రిటైలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ మాట్లాడుతూ, రైతులు ముందుగా ఎరువుల నమోదు యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకున్న అనంతరం అందజేయబడే క్యూఆర్ కోడ్ లేదా బుకింగ్ ఐడీ ఆధారంగా ఎరువులను పొందవచ్చని వివరించారు. కొత్త విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల సరఫరా సక్రమంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

శిక్షణలో భాగంగా పాస్ యంత్రంలో యు ఆర్ కోడ్ స్కానింగ్, ఆధార్ ఆధారిత ధృవీకరణ, బయోమెట్రిక్ నమోదు, ఓటిపి ఆధారిత అనుమతి, స్టాక్ నిర్వహణ, విక్రయాల నమోదు వంటి అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. రైతులు స్వయంగా లేదా తమ అధీకృత ప్రతినిధుల ద్వారా ఎరువులను పొందే విధానాన్ని కూడా అధికారులు వివరించారు.

నూతన వ్యవస్థ అమలుతో ఎరువుల పంపిణీలో అవకతవకలను అరికట్టడం, రైతులకు సమయానుకూలంగా ఎరువులు అందించడం, లావాదేవీలను సమర్థవంతంగా పర్యవేక్షించడం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ
కార్యక్రమంలో పాల్గొన్న రిటైలర్లు, సహకార సంఘాల ప్రతినిధులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ చేపట్టిన ఈ చర్య రైతులకు పారదర్శకమైన, సాంకేతికత ఆధారిత సేవలను అందించడంలో కీలక పాత్ర పోషించనుంది.

## గాడిమొగలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు ప్రారంభం

**తాళ్లరేవు (మనసులో మాట) జూన్ 01:**

మండల పరిధిలోని గాడిమొగ పీహెచ్సీ ఆధ్వర్యంలో సోమవారం మలేరియా వ్యతిరేక మాసోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ నెల 1నుంచి 30వరకు నిర్వహించే ఈ మాసోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రతతోపాటు సామాజిక పరిశుభ్రత పాటించడం ద్వారా మలేరియా బారిన పడకుండా ఉండవచ్చని గాడిమొగ, తాళ్లరేవు పీహెచ్సీ వైద్యులు రత్నకుమార్. ఈశ్వర్, శ్యామల తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బీఎల్ ఎస్ కుమార్. రంజన్, నెహ్రూరాణి, నాగమణి, రమణ, తనుకులమ్మ, వెంకటలక్ష్మి, లక్ష్మీకాంతం, కె.ఆదినారాయణ, ఆంజనేయులు, అభినవ. గోవిందు, షణ్ముకం, రాంబాబు. సత్య. రాఘవ ఆశాలు పాల్గొన్నారు.

## పాఠశాలల పునఃప్రారంభానికి ముందే పాఠ్య పుస్తకాలు సిద్ధం..

**మండపేట (మనసులో మాట) జూన్ 1**

తూర్పుగోదావరి జిల్లాలో పాఠశాలలు తెరవక ముందే విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. 1 నుంచి 10వ తరగతి వరకు అవసరమైన పుస్తకాలన్నీ కపిలేశ్వరపురం, మండపేట తదితర మండల కేంద్రాలకు చేరాయి. పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు విద్యాసామాగ్రిని పంపిణీ చేయడానికి సర్వం సిద్ధం చేశారు.అవసరమైన సామాగ్రిని పాఠశాలలకు తెరిచే సమయానికి అందజేయాలని చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో ఏడాది పొడవున పుస్తకాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎదురయ్యేది. దీనికి భిన్నంగా ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు గౌడన్ ల నుంచి ఇప్పటికే మండల కేంద్రాలకు చేరాయి. మండల వనరుల కేంద్రంలో వీటిని భద్రపరిచారు. పాఠశాలలు తెరిచే రోజునే పుస్తకాలను విద్యార్థులకు అందించేలా ఏర్పాటు చేశారు.



ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు పాఠ్య ప్రణాళికను ప్రభుత్వం మార్పు చేసింది. అన్ని సబ్జెక్టుల పుస్తకాలు ముందుగానే పంపిణీకి సిద్ధం చేశారు.మండపేట నియోజకవర్గంలోని రాయవరం, కపిలేశ్వరపురం మండపేట మండలాలకు మొత్తం 56,928 పాఠ్యపుస్తకాలు అవసరమని ముందుగా అంచనా వేశారు. అనపర్తి నియోజకవర్గంలోని అనపర్తి బిక్కవోలు రంగంపేట మండలాలకు 47,055 పాఠ్య పుస్తకాలు అవసరమని ప్రతిపాదన పంపారు. ఈ మేరకు పుస్తకాలు మండల విద్యా వనరుల కేంద్రానికి చేరుకున్నాయి. విద్యార్థులకు అవసరమైన యూనిఫారాలు సైతం వచ్చేసాయి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పేరిట అందించే నోటు పుస్తకాలు, బూట్లు సాక్సులు నిఘంటువులు బ్యాగులు ఇలా అన్ని ఒకే కిట్టుగా విద్యార్థులకు అందించేందుకు మండల వనరుల కేంద్రంలో విద్యాశాఖ సిబ్బంది సిద్ధం చేస్తున్నారు. పాఠశాలను తెరిచే నాటికి సెమిస్టర్ వన్ పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంచారు. రెండో సెమిస్టర్ కి సంబంధించిన పాఠ్య పుస్తకాలు అక్టోబర్ నెలలో వస్తాయని మండల విద్యాశాఖ అధికారులు నాయుడు రామచంద్రరావు చింతా సోమిరెడ్డిలు తెలిపారు. విద్యా కిట్లను పాఠశాలలు తెరిచే జూన్ 12 తేదీన విద్యార్థులకు అందించేందుకు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. ఆ రోజున మొత్తం తొమ్మిది రకాల విద్యాసామాగ్రిని విద్యార్థులకు అందించనున్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వం సర్కారు పాఠశాలలను బలోపేతం చేసింది. ప్రభుత్వ పాఠశాలలో అనుభవించిన ఉపాధ్యాయుల బోధనతో ఈ ఏడాది పదో తరగతి ఫలితాలు మెరుగయ్యాయి. ఎక్కడ ఒత్తిడి లేని ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్య అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. ఇప్పటికే ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు మండల విద్యా వనరుల కేంద్రానికి చేరుకున్నాయి. మండపేట మండలానికి 29,906, రాయవరానికి 14,161, కపిలేశ్వరపురం 12,862, అనపర్తికి 17,819, బిక్కవోలుకు 14,445, రంగంపేటకు 14,791 పుస్తకాలు కేటాయించారు.

## దగా డీఎస్సీ మహాధర్నాలో అనపర్తి వైసీపీ శ్రేణులు

**అనపర్తి (మనసులో మాట), జూన్ 1**

మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను వంచించి అవకతవకలతో కూడిన డీఎస్సీ నియామక లోపాలను బట్టబయలు చేస్తూ, వైయస్ఆర్ సిపి విద్యార్థి యువజన విభాగాలు ఆధ్వర్యంలో సోమవారం వైయస్ఆర్ సిపి శ్రేణులు "దగా డిఎస్సి" పేరుతో మహా ధర్నా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన "దగా డీఎస్సీ" ధర్నాకు అనపర్తి నియోజకవర్గం లోని నాలుగు మండలాల నుండి విద్యార్థి విభాగం యువజన విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, రాజమహేంద్రవరం వెళ్లి మహాధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర పార్టీ యువజన విభాగం సంయుక్త కార్యదర్శి నల్లమిల్లి విజయ్ రెడ్డి, అనపర్తి నియోజకవర్గం యువజన విభాగం కన్వీనర్ పడాల దుర్గారెడ్డి (ఆర్కే), రంగంపేట మండలం యువజన విభాగం కన్వీనర్ పేపకాయల మణికంఠ, బిక్కవోలు మండలం యువజన విభాగం కన్వీనర్ పడాల సూర్యనారాయణ రెడ్డి(పెద్ద), బిక్కవోలు పెదపూడి మండలాల పార్టీ కన్వీనర్లు పోతుల ప్రసాదరెడ్డి, గుత్తుల వెంకటరమణ, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు సబ్బెళ్ళ నాగిరెడ్డి, సత్తి హరిప్రసాదరెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనర్ సాంబత్తుల చంటి, నియోజకవర్గం వాణిజ్య విభాగం కన్వీనర్ వల్లభశెట్టి రామ సతీష్, జిల్లా సోషల్ మీడియా నాయకులు నల్లమిల్లి వేణు రెడ్డి,మహిళా విభాగం నాయకురాలు తేతలి రుక్మిణి తదితర నాయకులతో పాటు పలువురు విద్యార్థి విభాగం యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమం అభివృద్ధి కూటమి లక్ష్యం...

- **ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు....**

**మండపేట (మనసులో మాట) జూన్, 1**

సంక్షేమం అభివృద్ధి కూటమి లక్ష్యమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. 29 వ వార్డు లో ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెన్షనర్ రెడ్డి వెంకట రమణ కు పింఛను అందజేశారు. ఈకార్యక్రమానికి మాజీ కౌన్సిలర్,పట్టణ శెట్టి బలిజ సంఘం అధ్యక్షులు బండి గోవిందు అధ్యక్షత వహించారు.
రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక లబ్ధి అందించేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. పేదరికం నిర్మూలనే తమ మొదటి ప్రాధాన్యత గా పేర్కొన్నారు. ఏ ఒక్క పేదవాడు ఆకలితో ఉండకూడదనీ ముఖ్య మంత్రి చంద్ర బాబు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం అన్ని హామీలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పెదపాటి సత్తిబాబు, కడియాల శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ టీవీ రంగారావు ,పంపిణీ అధికారి తిరుసుల శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.



## తాటి కల్లు రుచి చూసిన సీఎం చంద్రబాబు



- **గీత కార్మికుడికి స్వయంగా పెన్షన్ అందజేసిన సీఎం.**

**తుని (మనసులో మాట) జూన్ 01**

ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరం గ్రామంలో నిర్వ హించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక కల్లుగీత కార్మికుడు సింహాచలం ని వాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారు డైన సింహాచలానికి ము ఖ్యమంత్రి స్వయంగా రూ. 4,000 పింఛను సొమ్మును అందజేశారు. అనంతరం సింహాచలం కుటుంబంతో సీఎం చంద్రబాబు ముచ్చ టించారు. సింహాచలం మనవడిని అప్యాయంగా ముద్దాడారు. సింహాచలం కుటుంబ యోగక్షేమాలను సీఎం అడిగి తెలుసుకు న్నారు. అలాగే కల్లుగీత వృత్తిలో ఉండే కష్ట నష్టాల ను సీఎం ఆరా తీశారు. ఈ మేరకు కల్లుగీత విధానాన్ని సింహాచలం ముఖ్యమంత్రికి వివరించారు. తాను ప్రస్తు తం 6 తాటి చెట్ల నుండి కల్లు గీస్తున్నానని సింహాచలం చెప్పారు. సింహాచలం మే నల్లుడు ముసలయ్య తాటి చెట్టు ఎక్కి కల్లు తీశారు. ఈ కల్లు గీత విధానాన్ని సీఎం పరిశీలించారు. తాటి చెట్టుపై నుంచి ముసలయ్య తెచ్చిన తాజా కల్లును ము ఖ్యమంత్రి రుచి చూశారు.



## అగ్ని ప్రమాద బాధితుడికి..



- **స్వల్ప వడ్డీకి దీర్ఘకాలిక రుణం అందించండి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**

అగ్ని ప్రమాదం వల్ల సర్వం కోల్పోయిన వస్త్ర దుకాణం యజమానికి కూటమి ప్రభు త్వం స్వల్ప వడ్డీకి దీర్ఘకాలిక రుణాన్ని అందించాలని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇం డస్ట్రీ రాష్ట్ర కన్వీనర్ నందెపు శ్రీనివాస్ కోరారు. గత నెల 29న రాజమండ్రి మెయిన్ రోడ్డులో టాప్స్ కార్నర్ అనే వస్త్ర దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించింద న్నారు. వ్యాపారం వర్తకునికి వృత్తి అయినా పరోక్షంగా అమ్మకం పన్నులు, ఆదాయ పన్నులు ద్వారా ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చే వర్గమ న్నారు. అలాంటి వర్తక వర్గం ఆపదలో ఉన్నప్పుడు ప్రభు త్వం చేయూత అవసరమని అన్నారు. ఇటువంటి ఆకస్మిక ఆపదలు సంభవించినప్పు డు ప్రభుత్వం స్వల్ప వడ్డీకి దీర్ఘకాలిక రుణాన్ని అదించి వర్తక వర్గాన్ని ఆదుకోవలసిన అవసరం వుందని కోరారు. ఈ వినతిపై ప్రభుత్వం సాను కూలంగా స్పందించి చేయూ తనివ్వాలని అన్నారు.

# పీజీఆర్ఎస్.. రెవెన్యూ క్లినిక్ ద్వారా 219 అర్జీలు





- **సెన్సస్ ఎన్యూమరేషన్‌లో నిబద్ధతతో పనిచేయాలి**
- **జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**

సెన్సస్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో ఎటువంటి దోషాలు లేకుండా పూర్తి ఖచ్చితత్వంతో జనాభా వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. 2011 జనాభా లెక్కలతో పోలిస్తే ప్రస్తుత సెన్సస్‌లో జనాభా పెరుగుదలతో కూడి నమోదు కావాల్సి ఉండగా, కొన్ని ప్రాంతాల్లో జనాభా తక్కువగా నమోదైనట్లు గుర్తించిన నేపథ్యంలో సంబంధిత అధికారులు మరోసారి క్షేత్ర స్థాయిలో పరిశీలనలు నిర్వహించి, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే తగ్గుదల ఉండే అవకాశం ఉందని, వాటికి సంబంధించిన కారణాలు కూడా విశ్లేషణ చేయడం, నివేదిక అందజేయాలన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం బేరీజు వేసుకుని, సహేతుకత కలిగి ఉండాలన్నారు. ఓటర్ల జాబితాలు, ఐసీడీఎస్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల వద్ద ఉన్న సమాచారాన్ని సేకరించి ప్రతి ఇంటిని సందర్శించి జనాభా వివరాలను పూర్తి స్థాయిలో నమోదు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. జనాభా లెక్కల ప్రక్రియలో ఎటువంటి వ్యక్తి లేదా కుటుంబం మినహాయించ బడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

**పుష్కరాలు నేపథ్యం లో ...**

అదే విధంగా 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి వసతి కల్పనకు సంబంధించి జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ఉన్న వసతి సదుపాయాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లు, కల్యాణ మండపాలు తదితర భవనాలను గుర్తించి వాటి సామర్థ్యాన్ని అంచనా వేసి, ఏ కేటగిరీ సిబ్బందికి ఎక్కడ వసతి కల్పించవచ్చో వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని సూచించారు.

**పీజీఆర్ఎస్ వివరాలు..**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలు తమ ఫిర్యాదులు, వినతులు, సమస్యలను "మీ కోసం" పోర్టల్ ద్వారా లేదా 1100 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజల నుంచి అందిన అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా పారదర్శకంగా, సులభంగా తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడానికి ఈ వ్యవస్థలు ఉపయోగపడుతున్నాయని ఆమె వివరించారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 219 అర్జీలు అందాయి. ఇందులో ఆన్‌లైన్ ద్వారా 213, ఆఫ్‌లైన్ ద్వారా 6 అర్జీలు స్వీకరించారు. శాఖల వారీగా పరిశీలిస్తే రెవెన్యూ (రెవెన్యూ క్లినిక్) శాఖకు అత్యధికంగా 104 అర్జీలు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు 46, హోం శాఖకు 22, మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖకు 8 అర్జీలు అందాయి. మిగిలిన 39 అర్జీలు జలవనరులు, ఇంధన శాఖ, స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ సహకార శాఖ, పరిశ్రమలు-వాణిజ్యం, పాఠశాల విద్య, పశుసంవర్ధక-పాడి పరిశ్రమ-మత్స్యశాఖ, అటవీ-పర్యావరణ శాఖ, రవాణా-రోడ్లు-భవనాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ మరియు ఉన్నత విద్య శాఖలకు సంబంధించినవిగా నమోదయ్యాయి. అందిన అర్జీలను సత్వరమే పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే రెవెన్యూ క్లినిక్‌లో మొత్తం 104 అర్జీలు అందగా, అందులో రెవెన్యూ క్లినిక్ (పీజీఆర్ఎస్) ద్వారా 90, ఏపీ సేవా సేవల ద్వారా 14 అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ క్లినిక్‌లో అత్యధికంగా భూకబ్జాలపై 20 ఫిర్యాదులు అందగా, ఇతర (మిసిలేనియస్) అంశాలకు సంబంధించి 10, రీసర్వే (ఎస్ఎస్ఎల్ఆర్)కు సంబంధించినవి 9, రీసర్వేలో తలెత్తిన సమస్యలపై 9, రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్)కు సంబంధించినవి 8, సాధారణ సర్వే అంశాలపై 5 అర్జీలు అందాయి. మిగిలిన అంశాలైన రిజిస్ట్రేషన్ సేవలు, 22(ఏ) నుంచి తొలగింపు అభ్యర్థనలు, ఆక్రమణలు, అసైన్‌మెంట్లు, ఆఫ్‌లైన్ పిటిషన్లు, లంక భూముల సమస్యలు, జీఎస్‌డబ్ల్యూఎస్, మీసేవా ఫిర్యాదులు, భూసేకరణ సమస్యలు, ప్రసాదం, సరిహద్దు నిర్ధారణ, వాల్టా చట్టం, రెవెన్యూ అధికారులపై ఫిర్యాదులు, పట్టా సబ్‌డివిజన్ తదితర అంశాలకు సంబంధించి మొత్తం 29 అర్జీలు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ రెవెన్యూ క్లినిక్ లో అర్జీలు స్వీకరించారు. కలెక్టరేట్ లో ఇన్‌చార్జి డీఆర్వో ఎస్ భాస్కర్ రెడ్డి, సీపీఓ ఎల్ అప్పలకొండ, ఇతర శాఖల అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం పాడా కార్యాలయం ముందు బాధితురాలి నిరసన..

- **న్యాయం చేయకపోతే కుమార్తెతో కలిసి ఆత్మహత్యే శరణ్యం**
- **జనసేన నేతలపై బాధితురాలి ఆరోపణ**

**పిఠాపురం, (మనసులో మాట) జూన్ 1:**




తనకు చట్టబద్ధంగా దక్కవలసిన ఆస్తిని ఇవ్వకుండా మామగారు వేధిస్తున్నారని, ఆయనకు జనసేన పార్టీ నాయకులు కొమ్ముకాస్తున్నారని ఆరోపిస్తూ బాధితురాలు గరగ కృష్ణా స్వాతి సోమవారం తన చిన్న కుమార్తెతో కలిసి పిఠాపురంలోని పాడా కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

బాధితురాలి కథనం ప్రకారం, గోకివాడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, జనసేన నాయకుడు గరగ సత్యనందం కుమారుడైన గరగ జగన్నాథ్‌తో కృష్ణా స్వాతికి వివాహం జరిగింది. అయితే, భర్త జగన్నాథ్ గత 2021లో కోవిడ్ బారిన పడి అకాల మరణం చెందారు. భర్త మరణం తర్వాత చట్టబద్ధంగా తనకు రావలసిన ఆస్తిని ఇవ్వకుండా మామగారు తీవ్రంగా హింసిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో భర్త బ్రతికుండగా చేసిన అనేక అప్పులకు భార్యగా తానే షూరిటీగా ఉండటంతో, ప్రస్తుతం అప్పులవాళ్లు ఇంటిని చుట్టుముడుతున్నారని వాపోయారు. చిన్న కుమార్తెను సాకుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కన్నీరు మున్నీరయ్యారు.

**ఉన్నత నాయకత్వానికి ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం - పవన్ కళ్యాణ్‌కు ఆర్తనాదం**

ఈ అన్యాయంపై జనసేన పార్టీకి చెందిన ఎంతమంది ఉన్నత నాయకత్వానికి ఫిర్యాదు చేసినా తన సమస్య పరిష్కారం కాలేదని బాధితురాలు ఆరోపించారు. స్థానిక జనసేన నేతలు కొందరు తన మామగారికే అండగా నిలుస్తూ అన్యాయం చేస్తున్నారని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్పందించి డిప్యూటీ సీఎం కార్యాలయం ద్వారా తక్షణమే తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ ఆదుకోకపోతే తాను, తన చిన్న కుమార్తె విషం తాగి ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరో మార్గం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.

## చంద్రబాబు మాటల గారడీతో తుని పర్యటన ముగిసింది

- •సూపర్ సిక్స్ హామీల అమలుపై ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడలేదు?



**పిఠాపురం, (మనసులో మాట) జూన్ 1:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుని పర్యటన కేవలం మాటల గారడీ, భూటకంతోనే ముగిసిందని సీపీఐ పిఠాపురం మండల కార్యదర్శి సాకా రామకృష్ణ ఒక ప్రకటనలో తీవ్రంగా ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పేరిట జరిగిన ఈ పర్యటనలో ఎన్నికల నాటి "సూపర్ సిక్స్" హామీల అమలు గురించి చంద్రబాబు ప్రస్తావించకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ప్రభుత్వ శాఖా సరిగ్గా పనిచేయకపోయినా, అభివృద్ధి జరిగిపోయినట్లు గ్రేడ్‌లు ఇచ్చుకోవడం, పొగిడించుకోవడం ఇటీవల మహానాడు తరహాలోనే సాగిందని ఎద్దేవా చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు, మహిళలకు ఏడాదికి రూ. 18 వేల ఆర్థిక సాయం, నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేల భృతి వంటి కీలక హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని సాకా రామకృష్ణ విమర్శించారు. జిల్లాలో మట్టి మాఫియా, గ్రావెల్ మాఫియా, భూకబ్జాలు విపరీతంగా జరుగుతున్నా ముఖ్యమంత్రి వాటిపై మాట్లాడకపోవడం దారుణమన్నారు. రీసర్వేలో భూములు కోల్పోయిన రైతాంగం నేటికీ ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదని మండిపడ్డారు. తక్షణమే సూపర్ సిక్స్ హామీలన్నింటినీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, భూకబ్జాలపై చర్యలు తీసుకుని, రీసర్వే తప్పులను సరిచేయాలని డిమాండ్ చేశారు.

## మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**పి గన్నవరం జూన్ 1 (మనసులో మాట )**

మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నగరం లూటుకుర్రు పి హెచ్ సి వైద్యాధికారులు జాన్ లెవీ సత్యవతి లు పేర్కొన్నారు నగరం లూటుకుర్రు పిహెచ్సి వద్ద మలేరియా వ్యతిరేక మా సో త్సవ ం లో భాగంగా సోమవారం ఆరోగ్య సిబ్బంది ర్యాలీ, సామాజిక ప్రతిజ్ఞ మానవహారం, నిర్వహించారు మలేరియా వ్యాధిని అరికట్టడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు దోమల ద్వారానే మలేరియా వ్యాప్తి చెందుతుందని దోమలు పెరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు మనం నిర్లక్ష్యం చేస్తే వ్యాధుల బారిన పడతామని అన్నారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు మనం తీసుకున్న ఈ నిర్ణయాలే రాబోయే ముప్పు ను అరికట్ట వచ్చు అని అన్నారుఈ కార్యక్రమంలో డాక్టర్లు పావని ఫణి శైలజ ఎరుబండి ఆదినారాయణ బల్ల నరసింహారావు పి భాగ్యవతి రాజేంద్ర బాబు, సూరిబాబు, కె.వి శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# బలహీన వర్గాల అవసరాలకే ప్రాధాన్యం..





- రూ.23 లక్షలతో ఆధునీకరించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**

ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆస్తులను తిరిగి ప్రజల సేవకే వినియోగించే దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. రూ.23 లక్షల వ్యయంతో 4వ డివిజన్ రాజేంద్రనగర్‌లో ఆధునీకరించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆయన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, తణుకు పరిశీలకుడు నక్కా చిట్టిబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యబాబు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవి వరప్రసాద్ తదితర టీడీపీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కమ్యూనిటీ హాల్స్‌ను సచివాలయాలుగా మార్చడం వల్ల బలహీన వర్గాల ప్రజలు వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశాలు కోల్పోయారన్నారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం వెనుక ప్రధాన ఉద్దేశ్యం పేద, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతో కార్యక్రమాలు నిర్వహించుకునే వేదిక కల్పించడమేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సచివాలయాలకు ప్రత్యామ్నాయ భవనాలను గుర్తించి, కమ్యూనిటీ హాల్స్‌ను తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా రాజేంద్ర నగర్ కమ్యూనిటీ హాల్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఆధునికీకరణ పనుల్లో భాగంగా భవనానికి అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు వివాహాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూలంగా సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. వధూ వరుల కోసం ప్రత్యేక గదులను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమాల సందర్భంగా భోజనాల ఏర్పాటుకు అనువైన సదుపాయాలు కూడా కల్పించామని వివరించారు. ఇప్పటికే 49వ డివిజన్ యండీస్‌పేటలో కూడా ఇదే తరహాలో కమ్యూనిటీ హాల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని, నగరంలో ఎక్కడ అవసరం ఉంటే అక్కడ ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్పొరేషన్ నిధులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. నగర అభివృద్ధికి సంబంధించి పలు కీలక ప్రకటనలు చేసిన ఎమ్మెల్యే వాసు బైబిల్ ప్యాలెస్ చర్చి నుంచి సాయిబాబా ఆలయం మీదుగా ఆర్ట్స్ కాలేజ్ వరకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి రూ.1.8 కోట్ల ఎన్‌క్యాప్ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఈ రహదారి ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందనున్నాయని చెప్పారు. అదే విధంగా స్థానిక రామాలయం పునర్నిర్మాణానికి రూ.45 లక్షల నిధుల కోసం ఎండోమెంట్స్ శాఖకు ప్రతిపాదనలు పంపగా, సంబంధిత ఫైల్ ఇప్పటికే క్లియర్ అయిందని తెలిపారు. త్వరలోనే ఆలయ పునర్నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తమ లక్ష్యమని, అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, ఆధ్యాత్మిక కేంద్రాల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ అధ్యక్షుడు గుత్తుల రమేష్, జక్కంపూడి అర్జున్, టీఎన్టీయూసీ జిల్లా నాయకులు యాళ్ల శ్రీను, గౌతమీ జీవకారుణ్య సంఘం డైరెక్టర్ గూటాల సంజీవరావు, బొట్ట వీరబాబు, కొండిశెట్టి రామకృష్ణ, అల్లంకి మణికంఠ, దార రాజు, మొత్తికి మురళీకృష్ణ, గుంటముక్కల కుమార్ వేగు, కాలేపు వాసు, అల్లాడ శ్రీరాములు, కాలేపు శేఖర్, ఇంటి శ్రీనివాస్, రేగాని సూర్యనారాయణ, నిరుద్యోగుల వెంకటరమణ, కొత్త వెంకటేష్, కడిమి సంజీవరావు, తూరంగి బాబురావు, చింతపల్లి నాగేశ్వరరావు, మేడేటి సుబ్రహ్మణ్యం, జిలగం గణేష్, కొప్పోలు శేషు, మరిడి పైడిరాజు, అనన్య హరీష్, మద్దూరి వీరన్న, వాసంశెట్టి సుబ్రహ్మణ్యం, అప్పారావు, రాజి, లలిత, మహాలక్ష్మి, ఉమా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ రైస్ అక్రమ రవాణా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.....

- చింతలపూడి సీఐ క్రాంతికుమార్.....

**చింతలపూడి( మనసులో మాట) జూన్ 1 :**

చింతలపూడి తహసిల్దార్ కార్యాలయం వద్ద పీడీఎస్ రేషన్ బియ్యం అక్రమ రవాణా నివారణపై అవగాహన సదస్సును సోమవారం పోలీస్ డిపార్ట్మెంట్ మరియు రెవిన్యూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చింతలపూడి సీఐ క్రాంతి కుమార్, తహసిల్దార్ కె. చల్లన్న దొర, సివిల్ సప్లైస్ ఆర్ఐ పి. శ్రీనివాసరావు, మరియు చింతలపూడి సబ్ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు



మండల పరిధి లోని పీడీఎస్ రేషన్ షాప్ డీలర్లకు పలు కీలక సూచనలు చేశారు.పేద ప్రజలకు ప్రభుత్వం అందజేసే రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమంగా కొనుగోలు చేసి, ఎక్కువ ధరలకు ఇతర ప్రాంతాలకు తరలిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. ఇలాంటి అక్రమ రవాణాను ఎంత మాత్రం సహించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. రేషన్ డీలర్లు నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే బియ్యాన్ని పంపిణీ చేయాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు డీలర్‌షిప్ రద్దు చేస్తామని తహసిల్దార్ మరియు సివిల్ సప్లైస్ అధికారులు హెచ్చరించారు. సీఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ

రేషన్ బియ్యం అక్రమ నిల్వలు మరియు రవాణాపై పోలీస్ మరియు రెవెన్యూ శాఖలు సంయుక్తంగా నిరంతర తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా మరియు విక్రయాల కేసుల్లో పట్టుబడిన పాత నేరస్తులకు పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ చేపట్టారు. చింతలపూడి ఎస్ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ సదరు పాత ముద్దాయిలను పిలిపించి, తహసిల్దార్ సమక్షంలో చట్టప్రకారం బైండ్ ఓవర్ చేయడం జరుగుతుందన్నారు.ఒకవేళ వీరు తిరిగి నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాతో పాటు కఠిన జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధన లను ఉల్లంఘించి రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ తరలించే వారి సమాచారాన్ని ప్రజలు వెంటనే పోలీసులకు గానీ, రెవెన్యూ అధికారులకు గానీ అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అధికారులు తెలిపారు.

# శిథిలావస్థలో చేపల మార్కెట్ భవనం..







- క్రయ విక్రయ దారుల గగ్గోలు
- నిర్లక్ష్యంతో బిక్కుబిక్కుమంటున్న వ్యాపారాలు

**కాకినాడ (మనసులో మాట) జూన్ 1**

కాకినాడ లోని జగన్నాధపురం శ్రీ కోమలి బాబ్జి మున్సిపల్ చాపల మార్కెట్ శిథిలావస్థలో స్లాబ్భవనం ఉన్న ఏ ఒక్కరూ పట్టించుకోవటం లేదని ప్రజలు విక్రయ దారులు వాపోతున్నారు. నిత్యం వందలాది మంది వచ్చే ఈ చేపల మార్కెట్కు రావాలంటే భయపడు తున్న వ్యాపారస్తులు వినియోగదారులు కాకినాడ జగన్నాధపురం లో గల శ్రీ కోమలి బాబ్జి మున్సిపల్ చేపల్ మార్కెట్ మౌలిక సదుపాయాలు లేక పై కప్పు స్లాబ్ శిధిలవస్థకు చేరి పెచ్చులూడి చేపలు అమ్ముకునే వారిపైన చేపలు కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజల పైన పడితే ప్రాణాపాయం జరిగిన ఆశ్చర్యపోవక్కర్లేదు . అసలు ఈ ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహిస్తారు ఈ నిర్లక్ష్యం ఎవరిది...? అధికారులదా కూటమి నాయకులదా లేదా అధికారులదా అని ప్రశ్నిస్తున్నారు. సుమారు 13 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫిషరీస డిపార్ట్మెంట్ నిధులు కోటి రూపాయలతో చేపల మార్కెట్ ను రెండు బిల్డింగ్ లను కలిపి నిర్మించారు. 2021లో చేపల మార్కెట్లో మౌలిక సదుపాయాల కోసం ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి 40 లక్షల తో అభివృద్ధి చేయడం జరిగింది. ఇక్కడ నిత్యం 130 మంది చేపల వ్యాపారస్థులు బిల్డింగ్ లోని కానులలో వ్యాపారం చేస్తుంటారు.సుమారు 500 నుంచి 600 మంది చేపల కొనుగోలు చేసేందుకు వినియోగదారులు వస్తుంటారు ఆదివారం మంగళవారం సుమారు 2000 నుండి 3000 మందికి పైగా వినియోగదారులు చేపల కొనుగోలు చేసేందుకు ఈ మార్కెట్కు వస్తుంటారు. ఈ చుట్టు పక్కల అంత పెద్ద చేపల మార్కెట్ లేకపోవడంతో ఈ మార్కెట్లోనే అధికంగా చేపలు కొనుగోలు చేసేందుకు ప్రజలు వస్తుంటారు. చేపల మార్కెట్ భవనం స్లాబ్ ప్రస్తుతం చాలా ప్రమాదకరంగా మారింది. ఎందుకంటే చేపలు మార్కెట్ భవనం పైన వ్యాపారులకు అవసరమైన నీరు కోసం వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు అయితే ప్రస్తుతం ఆ వాటర్ ట్యాంకులు ద్వారానే నీరు సరఫరా అవ్వాల్సి ఉంది. అయితే అందులో ఒక వాటర్ ట్యాంక్ పగిలిపోవడం ఒక కారణం అయితే వర్షం నీరుతో కూడా నిండిపోవడం ఆ నీరు ఎటు పోయే దారి లేక భవన్ స్లాబ్ పై నిలవ ఉండిపోవడం ఒక కారణం గతంలో అప్పటి పాలకులు కార్పొరేటర్ ఎం జి కె కిషోర్ కుమార్ తమ చేపల మార్కెట్లో సమస్యలను దగ్గరుండి పరిష్కరించే వారన్నారు. అంతేకాక మున్సిపల్ సానిటరీ సిబ్బంది తో ప్రతి 15 రోజులకి ఒకసారి మార్కెట్ స్లాబ్ పైన క్లీనింగ్ చేయించేవారు. దాంతో చేపల మార్కెట్ స్లాబ్ పై నీరు నిలవ ఉండకపోవడంతో స్లాబ్ బాగానే ఉండేది. ఇప్పుడు సుమారు రెండు సంవత్సరాలుగా ఈ అధికారులు పాలకులు వార్డు ఇన్చార్జులు మని చెప్పుకోవడమే తప్ప తమ వార్డులో సమస్యలను చేపలు మార్కెట్ లో స్లాబ్ పై నిలిచిపోయే ఈ నీటిని తొలగించకపోవడంతో అక్కడ పూర్తిగా శిధిలవస్థకు చేరింది. స్లాబు పైనే నీరు నిలబడి పోవడంతో పంట పొలాల్లో మొలకెత్తాల్సిన వరి చేనులు చేపల మార్కెట్ పై స్లాబ్ పై మొలుస్తున్నాయి. మార్కెట్లో చేపల విక్రయదారులు తమకు ఇచ్చిన ప్రదేశాలను శుభ్రం చేసుకోవడానికి చేపలను శుభ్రపరచు కోవటానికి వచ్చే నీరు రాకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నట్లు వ్యాపారులు గగోలు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు తమ సమస్యలను పట్టించుకోవాలని తమ గోడును వారు వెలగక్కారు

# మెగా డీఎస్సీ కాదు.. టీడీపీ దగా డీఎస్సీ




- వైసీపీ ఆరోపణ... నిరసన

**కాకినాడ (మనసులో మాట) జూన్ 1**

ఏపీ మెగా డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలంటూ యువజన విభాగం సెక్రటరీ వాసిరెడ్డి చిన్న, మాజీ కౌడ చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి (కుమార్) సోమవారం ఆరోపించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మెగా డిఎస్సి అనే పేరుతో నిరుద్యోగులను దగా చేసిందన్నారు . డిఎస్సి సక్రమంగా నిర్వర్తించ లేదన్నారు. అర్హులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. డిఎస్సి అభ్యర్థులకు తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ అవకతవకలు, అక్రమాలపై విద్యార్థి, యువజన లోకం మండిపడిందన్నారు. అది ఉద్యోగార్థులను మోసం చేసిన దగా డీఎస్సీ అంటూ ఉద్యమ మై ఉవ్వెత్తున ఎగిసి పడిందని విమర్శించారు . దండయాత్రతో కాకినాడ కలెక్టరేట్ వద్ద కదం తొక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు పూర్తిగా పారదర్శకత లోపించిన మెగా డీఎస్సీ తంతులో పేపర్లు లీక్ డేటా డిలీట్ మెరిట్ లిస్టు మాయం వంటి అనేక అవకతవకలు జరిగాయని ఆరోపించారు. పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు రావడమే అందుకు నిదర్శనమని నిందించారు. వైయస్ జగన్ హయాంలో ఇచ్చిన డీఎస్సీని రద్దు చేసి, ఉద్దేశ పూర్వకం గానే ఆలస్యం చేసి, కొత్తగా మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి, దాన్ని పబ్లిసిటీకి వాడుకుని, తీరా పరీక్షలను స్కాముల స్కీముగా మార్చి ఉద్యోగార్థులకు కూటమి ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందనివారు ధ్వజమెత్తారు.సీఎం చంద్రబాబు ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే మొదటి సంతకం మెగా డీఎస్సీ పై పెడతానని చెప్పారని వారు గుర్తు చేశారు.ఈ మెగా డీఎస్సీ కాస్తా ఇప్పుడు దగా డీఎస్సీ అయ్యిందని ఆరోపించారు. పేపర్ లోడింగ్లో భాగస్వామ్యం అయిన కృష్ణా జిల్లాకు నవీన్కు డీఎస్సీలో మొదటి ర్యాంక్ వచ్చిందన్నారు. మొదటి ర్యాంక్ వచ్చిన వ్యక్తికి ఉద్యోగం ఇవ్వలేదన్నారు. పరీక్షల్లో భాగమైన వ్యక్తికి మొదటి ర్యాంక్ ఎలా వచ్చిందని ప్రశ్నించారు.16 వేల పోస్టులు ఉంటే 3 శాతం చొప్పున 421 పోస్టులను స్పోర్ట్స్ కోటాలో కేటాయించా రన్నారు. మంత్రి నారా లోకేశ్ డబ్బులకు స్పోర్ట్స్ సర్టిఫికెట్లను రూ.10 లక్షలు, 20 లక్షలు, 30 లక్షలు చొప్పున అమ్ముకున్నారని ఆరోపించారు. మెగా డీఎస్సీలో పోస్టులు అమ్ముకున్నారని, దీనిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు విద్యాసాగర్, మాజీ కార్పొరేటర్ లు నంద, కిషోర్, కంపర బావి, జెడి పవన్ కుమార్ , ఎస్సీ సెల్ లో టౌన్ అధ్యక్షులు బల్లా సూరిబాబు, అల్లు రాజబాబు, పశువులేటి చంద్రశేఖర్ , సుధాకర్, బి. అదృష్ట దీపక్, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# జెఇఇ అడ్వాన్స్ ఫలితాలలో శ్రీ అగస్త్య విద్యార్థుల హవా

**కాకినాడ (మనసులో మాట) జూన్ 01**

సోమవారం విడుదలైన జెఇఇ అడ్వాన్స్ ఫలితాలలో 'శ్రీ అగస్త్య' విద్యాసంస్థల విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను కైవసం చేసుకుని తమ హవాను కొనసాగించినట్లు విద్యాసంస్థల ఛైర్మన్ & కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) ఒక ప్రకటనలో తెలిపారు. జెఇఇ అడ్వాన్స్ ఫలితాలలో ప్రతిభ కనబర్చిన శ్రీ అగస్త్య విద్యార్థులను ఆయన అభినందించడంతో పాటు దేశంలోని ప్రఖ్యాత ఐఐటిలలో సీట్లు సాధించాలని ఆకాంక్షించారు. ఎస్.పురుషోత్తం రాజు జాతీయ స్థాయిలో 400 ర్యాంకు సాధించగా పి. రుత్విక్ సుజయ్ 1014, పి.సూర్యతేజ 1200, ఎస్. లాస్య 1779, కె.సత్య నరసింహ మణివర్మ 1801, ఎ.నంద సాయిరెడ్డి 2153 ర్యాంకు సాధించడంతో పాటు మరింత మంది విద్యార్థులు జాతీయస్థాయి ర్యాంకులు సాధించి దేశంలోని ప్రసిద్ధ ఐఐటిలలో సీట్లు సాధించడానికి అర్హత పొందారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి ర్యాంకులు సాధించేందుకు అహర్నిశలు కృషి చేసిన అధ్యాపకులకు, విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జెఇఇ అడ్వాన్స్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయిలో ర్యాంకులను కైవసం చేసుకున్న విద్యార్థులకు, శిక్షణనిచ్చిన అధ్యాపకులకు శ్రీ అగస్త్య విద్యాసంస్థల కోఆర్డినేటర్ అల్లుమల్లు ఏలియా, అకడమిక్ డైరెక్టర్లు సురేష్, శ్రీపల్లవి, జోనల్



ప్రిన్సిపాల్ ఏ.సురేష్, ప్రిన్సిపాల్స్ బోధన మరియు బోధనేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు

KANCHARLA మనసులో మాట

## నిరుపేదలకు ఆర్థిక భరోసాకు ప్రాధాన్యత



**ఏలూరు, జూన్ 01(మనసులో మాట)**

స్థానిక శనివారపుపేట 1 మంచినీళ్ళవారి వీధిలో ఎన్టీఆర్ సామాజిక బరోసా పింఛన్లను సోమవారం ఇంటింటికి వెళ్ళి ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్లు నగదును స్వయంగా లబ్ధిదారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అందజేశారు. లబ్ధిదారులతో మమేకమై వారి ఆరోగ్యపరిస్థితులు, జీవనవిధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు చెత్తసేకరణకు ఇంటింటికి పంచాయితీ సిబ్బంది వస్తున్నారా అని అడగగా, బాగానే వస్తున్నారని అయితే డ్రైనేజీ మురుగు సరిగ్గా పారుట లేదని చెప్పటంతో వెంటనే సరిచెయ్యాలని పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసి, ఏటువంటి సమస్యలు ఉన్నను ప్రజలు టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదులు చెయ్యాలని జిల్లా కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాటాడుతూ పింఛన్లు సొమ్మును జాగ్రత్తగా వినియోగించుకోవడంతో పాటు రేపటికోసం కొంత పొదుపు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రతిరోజూ కొంతసేపు నడక వంటి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ రోజు 2,55,816 మంది ఫించన్లు దారులకు రూ 113.29 కోట్ల రూపాయిలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఫించన్లు పంపిణీ ఈ రోజు సాయంత్రం కల్లా నూరుశాతం పింఛన్లు పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. అనివార్య కారణాలు వలన ఈరోజు తీసుకోకపోతే వారికి 02వ తేదీన పింఛన్లు సొమ్ము పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా లో 4959 మంధి స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు సచివాలయ ఉద్యోగులు మరియు ఇతర ప్రభుత్వ సిబ్బందితో పంపిణీ వేగవంతంగా జరుగుతుందని అన్నారు.



## సైన్స్ అధికారి శ్రీనివాస్ వినిల్ హఠాన్మరణం

**కాకినాడ (మనసులో మాట) జూన్ 1**



కాకినాడ జిల్లా విద్యాశాఖలో జిల్లా సైన్స్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ వినీల్ ( ఎస్ ఏ పి ఎస్ ఎంపిప్స్ పోలవరం కాకినాడ రూరల్ ) తీవ్రమైన గుండెనొప్పి తో ఆదివారం రాత్రి ఒక ప్రవేట్ హాస్పిటల్ లో మరణించారు.ఆయన మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తీవ్ర దిగ్బంతి వ్యక్తం చేసి ఆయన కుటుంబానికి సంతాపం తెలియ చేసారు

# రైతులకు తుపాను నష్టపరిహారం అందజేయండి

**పిఠాపురం,(మనసులో మాట) జూన్ 1:**

రైతులను అన్నివిధాలా ఆదుకుంటామని ఎన్నికల్లో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారం చేపట్టాక వారి సమస్యలను గాలికి వదిలేయడం దారుణమని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క శ్రీనివాసరావు మండిపడ్డారు. రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం ఆయన పిఠాపురం వ్యవసాయ శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతిని కలిసి రైతులు, కౌలు రైతుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నక్క శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ, జూన్ మాసం రావడంతో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నప్పటికీ సాగు కాలువల్లో పూడికలు



తీయలేదని, తూటుకాడ, గుర్రపు డెక్క వంటి అడ్డంకులను తొలగించలేదని ఆరోపించారు. డ్యామ్‌లు, కాలువల గేట్లు తుప్పు పట్టినా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గతేడాది సంభవించిన మొంథా తుఫాన్ పంట నష్టపరిహారం ఇప్పటివరకు రైతులకు ఎందుకు మంజూరు చేయలేదని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు.

**రాయితీ విత్తనాలు, ఉచిత డీజిల్ ఇవ్వాలి**

ఖరీఫ్ సీజన్ లో పంట విత్తనాలపై 90 శాతం రాయితీ కల్పించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అవసరమైన పెట్రోల్, డీజిల్ ధరలపై ఎలాంటి పన్నులు లేకుండా లీటరు రూ. 35 లకే సరఫరా చేయాలన్నారు. కాకినాడ నుండి అన్నవరం వరకు జరుగుతున్న జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 216) విస్తరణ పనుల్లో భాగంగా సాగునీటి కల్వర్టులను పూడ్చుకుంటూ వెళ్తున్నారని, దీనివల్ల వర్షాకాలంలో నీరు బయటకు పోయే మార్గం లేక వందలాది ఎకరాల్లో పంట మునిగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక, తుఫాన్ నష్టంతో అప్పులపాలైనందున తక్షణమే కొత్త రుణాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సాకా రామకృష్ణ, గాడి సుబ్బారావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**కాజులూరు మనసులో మాట జూన్ 1**

ఏపీ ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో గొల్లపాలెం పరిధిలోని 132 కేవీ విద్యుత్ లైన్లకు మరమ్మతు పనులు చేపట్టనున్న నేపథ్యంలో జూన్ 2 (మంగళవారం) ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కాకినాడ ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ భాస్కర్ తెలిపారు. సోమవారం ఆర్యవటం సబ్ స్టేషన్ నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయభాస్కర్ ఒక ప్రకటనలో తెలుపుతూ


మరమ్మతు పనుల కారణంగా కాజులూరు, కరప, తాళ్లరేవు , పెదపూడి మండలాల్లోని సంపర సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరా అవసరాన్ని బట్టి తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. గృహ వినియోగదారులతో పాటు పారిశ్రామిక సంస్థలు, ఆక్వా పరిశ్రమలకు కూడా ఉండనున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ వ్యవస్థను మరింత మెరుగుపరచడం, భవిష్యత్తులో అంతరాయాలను తగ్గించడం లక్ష్యంగా ఈ నిర్వహణ పనులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని చెప్పారు. వినియోగదారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. ఉదయ భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించడమే ధ్యేయం

- **నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.టి. సుధాకర్ ఆదేశాలు**

**కాకినాడ (మనసులో మాట) జూన్ 1**



కాకినాడ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో వేగం పెంచేందుకు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశంలో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, పోలీసు శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ, విద్యాశాఖ, పౌరసరఫరాల శాఖ, పురపాలక పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ, పట్టణ ప్రణాళిక విభాగం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వివిధ శాఖల పనితీరు, ప్రజల్లో ఏర్పడుతున్న సానుకూల అభిప్రాయం, శాఖల వారీగా నిర్దేశించిన పనితీరు ప్రమాణాల అమలు స్థితిగతులపై నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.టి. సుధాకర్ సమీక్షించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలంటే అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని ఆయన తెలిపారు . ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అధికారులు తరచూ పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖల వారీగా పనితీరు ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల అభిప్రాయం పెరిగేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి కనబరిస్తే ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు.రాబోయే సమీక్షా కాలంలో నియోజకవర్గ స్థాయిలో పనితీరు ప్రమాణాలు ప్రజా సంతృప్తి సూచికల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.టి. సుధాకర్ స్పష్టం చేశారు

## పశుసంవర్ధక శాఖ జేడీగా మనోజ్ కుమార్

**కాకినాడ (మనసులో మాట )జూన్ 1**

కాకినాడ లోని పశుసంవర్ధక శాఖ జేడీగా డాక్టర్ టీపీ మనోజ్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. మనోజ్ కుమార్ మండపేటలో డీడీగా పనిచేస్తూ జేడీగా పదోన్నతి పొందారు. ఇప్పటి వరకు ఇంచార్జ



డీడీగా శ్రీధర్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్'ను శ్రీకాంత్ స్పీచ్ థెరపీ ఇనిస్టిట్యూట్ హియరింగ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్, రోడ్ సేఫ్టీ సభ్యురాలు బోడపాటి కాంతం సభ్యులు ఎం. సుమతిలు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో ఉన్న పాడి రైతులకు ప్రభుత్వ పథకాలు అందించాలని కాంతం ఈ సందర్భంగా కోరారు

KANCHARLA మనసులో మాట

# మహిళల ఆర్థిక స్వావలంబన.. గ్రామీణ జీవనోపాధుల బలోపేతమే లక్ష్యం

- -ప్రతి గ్రామ సంఘం నుంచి 20 మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దాలి
- సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 1:**







గ్రామీణ పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధి, మహిళల స్వయం సమృద్ధి, స్థిరమైన జీవనోపాధుల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వాకాటి కరుణ అధికారులకు సూచించారు. మహిళల సాధికారతకు కేవలం రుణాల మంజూరుతో సరిపెట్టకుండా, వాటి ద్వారా ఆదాయ వనరులు పెరిగేలా, కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా నిరంతర మార్గదర్శకత్వం అందించాలని ఆమె అన్నారు.
సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల డీఆర్డీఏ సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు తదితరులతో వివిధ ప్రాజెక్టు కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.
గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతి, గ్రామీణ పేద కుటుంబాల అభివృద్ధి కోసం చేపట్టిన చర్యలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జరుగుతున్న ఏసీఎల్పీ సర్వే ప్రక్రియ, లక్ష్యాల నిర్ణయం, క్షేత్ర స్థాయిలో అమలు తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ కుటుంబాల వాస్తవ అవసరాలను గుర్తించి, వారి జీవనోపాధి అవకాశాలను పెంపొందించే విధంగా సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామ సంఘం నుంచి కనీసం 20 మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దే లక్ష్యంతో కార్యాచరణ రూపొందించాలని ఆమె తెలిపారు. వ్యవసాయం, పశుసంవర్ధక రంగం, ఆహార ప్రాసెసింగ్, గ్రామీణ సూక్ష్మ పరిశ్రమలు, సేవారంగం తదితర విభాగాల్లో మహిళలను ప్రోత్సహించి ఆదాయ వనరులు పెంచే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించేలా శిక్షణలు, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలన్నారు. వ్యవసాయ రంగంలో రైతుల పెట్టుబడి వ్యయాలను తగ్గించేందుకు కమ్యూనిటీ హైర్ సెంటర్లు కీలక పాత్ర పోషించాలని ఆమె అన్నారు. వ్యవసాయ యంత్రాలు, పరికరాలను రైతులకు అద్దె ప్రాతిపదికన అందించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు గ్రామీణ సంఘాలకు అదనపు ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలను విస్తృతంగా ప్రోత్సహించి రైతుల ఆదాయం పెంపొందించేందుకు గ్రామ స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.
మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ముద్రా రుణాలు, బ్యాంకు లింకేజీ కార్యక్రమాలు, జీవనోపాధి ప్రాజెక్టులు, సూక్ష్మ వ్యాపార ప్రోత్సాహక పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. గతంలో రుణాలు మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడంతో బాధ్యత పూర్తయిందనే భావన ఉండేదని, ప్రస్తుతం మాత్రం ఆ రుణాలు ఆదాయాన్ని సృష్టించే వ్యాపారాలుగా మారి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచేలా క్షేత్ర స్థాయిలో నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖలతో సమన్వయం పెంచుకుని సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.
గ్రామ సంఘాలు, గ్రామ సమాఖ్యలు, మండల సమాఖ్యల ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక, విద్యా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది అమలు చేస్తున్న కార్యాచరణ ప్రణాళికలు, గ్రామీణ కుటుంబాల జీవనోపాధి మెరుగుదల కోసం చేపడుతున్న కార్యక్రమాలపై సమగ్ర వివరాలను అధికారులు సమావేశంలో ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సెర్ప్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ పథకాల లక్ష్యాలు, సాధించిన ఫలితాలు, రాబోయే సంవత్సరానికి నిర్దేశించుకున్న కార్యాచరణపై చర్చించారు. మహిళా సంఘాల విజయాలు ఇతర కుటుంబాలకు ఆదర్శంగా నిలిచేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో సెర్ప్ సిబ్బంది కీలక బాధ్యత వహిస్తున్నారని, లక్ష్య సాధనలో అంకితభావంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ అంతకు ముందు సెర్ప్ సీఈవో కు స్వాగతం పలికారు. మహిళా సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాకుండా, ఆర్థిక నిర్వహణ, వ్యాపార అభివృద్ధి, మార్కెటింగ్ నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ద్వారా స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బీ నగేష్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు, తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల డీఆర్డీఏ అధికారులు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగు కి ఏలేరు నీటి విడుదల..



**పిఠాపురం,(మనసులో మాట ) జూన్ 1:**

మండలం లోని కోలంక, జమ్ములపల్లి గ్రామాలలో సోమవారం "సాగుకు సమాయత్తం" కార్యక్రమం నిర్వహించారు. పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు స్వాతి మాట్లాడుతూ, జూలై ఒకటో తారీఖున ఏలేరు నీరు విడుదల చేయబడుతుందని వెల్లడించారు. రైతులందరూ జూలై 10 నుండి నారుమడులు సిద్ధం చేసుకుని, ఆగస్టు మొదటి వారంలోపు నాట్లు పూర్తి చేయాలని సూచించారు. దీనివల్ల తదుపరి పంటలు ఆలస్యం కాకుండా ఏడాదికి మూడు పంటలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకుల నుండి ఎరువుల కార్డులు తీసుకుని, పైలెట్ ప్రాజెక్టుగా అమలవుతున్న ఎరువుల యాప్ ద్వారానే ఎరువులు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. మండల వ్యవసాయ అధికారి గంగాధర్ మాట్లాడుతూ, రైతులు పీఎండీఎస్ విత్తనాలు వేసి భూసారాన్ని పెంచుకోవాలని కోరారు. పొలాల్లోని పంట వ్యర్థాలతో భూమిని కప్పి ఉంచడం వల్ల వానపాములు, సూక్ష్మజీవులు వృద్ధి చెంది నేల సారవంతంగా మారుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- దొడ్డి దుర్గాప్రసాద్
- నా పేరుతో వచ్చే వాట్సాప్ సందేశాలకు డబ్బులు పంపొద్దు జనసేన నేత విజ్ఞప్తి

**పిఠాపురం (మనసులో మాట) జూన్ 1:**

తన పేరును దుర్వినియోగం చేస్తూ వాట్సాప్ ద్వారా డబ్బులు డిమాండ్ చేస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ ఉప్పాడ కొత్తపల్లి మండల ఉపాధ్యక్షుడు దొడ్డి దుర్గాప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల కొంతమంది దుండగులు "నేను మీ దొడ్డి దుర్గాప్రసాద్" అంటూ వాట్సాప్ ద్వారా యూపీఐ స్కానర్‌లు, క్యూఆర్ కోడ్‌లు పంపించి డబ్బులు పంపాలని కోరుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. తన పేరుతో వచ్చే ఇటువంటి అనుమానాస్పద సందేశాలు, కాల్స్ లేదా డబ్బులు పంపమనే అభ్యర్థనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని ప్రజలకు సూచించారు. అపరిచిత వ్యక్తులు పంపే క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయవద్దని, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దన్నారు. ఎవరైనా తన పేరుతో ఆర్థిక సహాయం అడిగితే ముందుగా నన్ను నేరుగా సంప్రదించి నిజానిజాలు నిర్ధారించుకోవాలని దుర్గాప్రసాద్ కోరారు.

## బకాయి జీతాల కోసం పంచాయతీ కార్మికుల మెరుపు సమ్మె..ధర్నా

**కాకినాడ (మనసులో మాట) జూన్ 1**




2026 వ సంవత్సరం మార్చి, ఏప్రిల్ , మే మూడు నెలల బకాయి జీతాలను వెంటనే చెల్లించాలని కాకినాడ రూరల్ కొవ్వాడ, రేపూరు, గంగనాపల్లి గ్రామపంచాయతీ కార్మికులు శనివారం నుండి పారిశుద్ధ్య పనులను బహిష్కరించి మెరుపు సమ్మె చేపట్టి కొవ్వాడ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు మోర్తా అప్పారావు, వి రమేష్ మాట్లాడుతూ జీతాలు సకాలంలో రాక అప్పులతో జీవించలేకపోతున్నామని, అప్పుల వారితో రోజూ అనేక అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పంచాయతీ అధికారులను అడుగుతుంటే తంబ్ (అధికారుల వేలు ముద్ర ) పడటం లేదని, పోస్ట్ శాంక్షన్ ఆర్డర్లు ఇంకా రాలేదని, స్పెషల్ ఆఫీసర్ల చుట్టూ, డి పి ఓ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా పనులు పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారని వారు తెలియజేశారు. కలెక్టర్ జోక్యం చేసుకొని మూడు నెలల బకాయి జీతాలు మంజూరు చేయాలని, కార్మికుల ఆకలి బాధలను తీర్చాలని అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు జీతాలు పెంచాలని, పి ఎఫ్, ఈ ఎస్ ఐ లు సక్రమంగా అమలు జరిగేటట్లు కార్డులు ఇచ్చేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలకు గురైన కార్మిక కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అప్పారావు కోరారు. మాసమస్యలు పరిష్కార అయ్యేవరకూ ఆందోళన కొనసాగిస్తామని కార్మికులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నల్లా శ్రీను, కాదా నూకరాజు, తగరపు సత్తిబాబు, గాబు శివ, కౌలు శ్రీకాంత్, జె రాజబాబు, జె ప్రసాద్, సీలు దుర్గా బాబు, సీలు నాగ బాబు తదితరులు పాల్గొన్నారు. కార్మికులు చేస్తున్న ఈపోరాటానికి ఎ పి గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ ) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సి హెచ్ అజయ్ కుమార్ తెలియజేశారు